వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 25, నవంబర్, 2022 16 పేజీలు

## గిరిజన జీవితాలలో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యం



రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ 2లో..

# దయచూపని ధరణి



- ఒకరి భూమి మరొకరికి పట్టా
- రెవెన్యూ కార్యాలయాల చుట్టూ రైతుల ప్రదక్షణలు
- పట్టించుకోని అధికారులు
- ధరణి పోర్టల్‌లో అన్నీ చిత్రవిచిత్రాలే
- సమస్యలు పట్టించుకోవాలని రైతుల వేడుకోలు

వరంగల్, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి సమస్యలు అన్నదాతలను నేటికీ వెంటాడుతూనే ఉన్నాయి. ధరణి పోర్టల్‌లో ఒకరి భూములు మరొకరికి పడటం, అసలు పట్టాదారునికి బదులు భూమిలేని వ్యక్తుల పేర్లు నమోదవ్వడం వంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. ఏళ్లు గడిచిపోతున్నా రెవెన్యూ సమస్యలు తీరక అన్నదాతలు నేటికీ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా ప్రదక్షణలు చేస్తున్నారు. ఆర్ఎస్ఆర్ (రీ సర్వే సెటిల్మెంట్ రిజిస్ట్రార్)లో ఉండాల్సిన భూముల కంటే సెంటు భూమి ఒక సర్వే నెంబర్‌లో ఎక్కువ నమోదు అయితే సదరు సర్వే నెంబర్‌లో భూములు కలిగిన రైతులు ఎటువంటి మార్పులు చేర్పులు చేసుకోవాలో తెలియని దుస్థితి నెలకొంది.

2 లో..



## పోడు పరిష్కారమయ్యేనా



16లో..

- గ్రామసభలకు దూరంగా పారెస్ట్ సిబ్బంది

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:
రావణా కాష్టంలా కాలుతున్న పోడు సమస్యను పరిష్కరించడంలో రాష్ట్రప్రభుత్వం నాన్చుడు దోరణి కొన సాగించడం వల్ల పోడు రైతులకు పారెస్ట్ సిబ్బంది మధ్య ఘర్షణ వాతావరణంతో పాటు ఒకరిపై ఒకరు దాడులు కూడా చేసుకున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోడురైతులకు హక్కుపత్రాలు ఇవ్వడంతో ఇంకా పోడు సాగులో ఉన్న మరి కొందరికి హక్కుపత్రాలు రాక పోవండతో మిగిన రైతులు కూడా కావాలని డిమాండ్ చెయ్యడం ఈ పోడురైతులకు అన్నిపార్టీలు మద్దతు కూడా తెలిపాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజనుల్లో ఇంకా బలమైన నమ్మకం కలిగింది.

## తెలంగాణ మాటల మాంత్రికుడు కేసిఆర్

- 2లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే..ఇచ్చేది 20వేలు
- ఎమ్మెల్యేకు దోచుకోవడం దాచుకోడమే ఎరుక
- ప్రజా సంక్షేమం పట్టని భూపాలపల్లి ఎమ్మెల్యే
- వైఎస్సార్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- ప్రజలతో మమేకమై మాటా ముచ్చట



గణపురం, నవంబర్ 24, ప్రభాతవార్త తెలంగాణలో మాటల మాంత్రికుడు కేసిఆర్ అని వైఎస్సార్ టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని మాధవరావుపల్లి, బొబ్బలోనిపల్లి, బసవరాజుపల్లి, ధర్మరావుపేట గ్రామాల మీదుగా గణపురం మండలకేంద్రం వరకు షర్మిల పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజలను పలకరించారు. సాయంత్రం మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద రైతులు ప్రజలతో కలిసి మాట ముచ్చట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2లో..



- ఫెదరల్ వ్యవస్థపై దాడిలో భాగంగానే ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు

## అధ్యక్ష తరహా పాలన దిశగా బీజేపి యత్నాలు

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్
అధ్యక్ష తరహా పాలన దిశగా కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. 16లో..



- బీజేపీ ఐటీ దాడులతో ప్రభుత్వంపై సానుభూతి పెరుగుతుంది

## టీఆర్ఎస్ పట్ల ప్రజలలో వ్యతిరేకత పెరిగింది..!

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
రాష్ట్రంలో నేడు బీజేపీ అవలంభిస్తున్న విధానాలపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనదైన శైలిలో బీజేపీని విమర్శించారు.

# పోడు పరిష్కారమైయ్యేనా

(మొదటి పేజీ తరువాయి..)

వచ్చింది మన ప్రభుత్వం తెలంగాణ కోసం నాయకత్వం వహించిన కెసిఅర్ చేతికే ప్రభుత్వం రావడంతో గిరిజనులు ఎంతో అశలు పెట్టుకున్నారు. అయితే మెదటిసారి 2014లో ప్రభుత్వం ఏర్పడినప్పుడు పోడు తీవ్రతను గుర్తించిన కెసిఅర్ రెండవ సారి అంటే 2018 డిసెంబరులో జరిగిన శాసనసభ ఎన్నికల సభలో ఈ సారి మా ప్రభుత్వం అదికారంలోకి రాగానే పోడు సమస్యను శ్వాశితంగా పరిష్కరిస్తానని తానే స్వయంగా గిరిజన గూడేలకు, తండాలకు వచ్చి వారం పాటు కుర్చి వేసుకుని కూర్చుని పరిష్కరిస్తానని గిరిజనులను నమ్మబలి కాడు గిరిజనులు కూడా నమ్మారు ప్రభుత్వం కూడా ఏర్పడింది.పార్లమెంటు ఎన్నికల సభలోకూడా మరల ఇదే మాట చెప్పాడు. కాని అచరణలో అమలు కాలేదు గిరిజనుల పోడు భూమలకు ట్రంచ్ కొట్టడం వారి పంటలను ద్వంసం చెయ్యడం ఈ సందర్భంలోనే గిరిజనులకు పారెస్ట్ సిబ్బంది మద్య ఘర్షణలు తలలు పగలటం, గంగారం మండలంలోని మడెగూడెంలో పోలీసులపైన, పారెస్ట్ సిబ్బందిపైన పోడు రైతులు తిరగబడినారు. అనేక చోట్ల పోడు భూములను గుంజుకుని అందులో ప్లాంటేషన్ కూడ వేశారు. ప్రభుత్వం ఈపోడు భూములకు సంబందించి పరిష్కామార్గంను చూపకుండా నాన్చుడు విదానంతో పాటు మరోవైపు పోడు సమస్యను తానే పరిష్కరిస్తానని ఒకవైపు చెబుతూ మరోవైపు పారెస్ట్ సిబ్బందిని గిరిజనలుపై ఉసిగొల్పటంతో ప్రభుత్వం ఈవిషయంలో ద్వంద నీతిని అమలు చేసింది. దీంతో ఈ సమస్య రోజురోజుకు జఠిలంగా మారింది. పోడును వదలమని గిరిజనులు పోడును స్వాదీనం చేసుకుకోవడానికి పారెస్ట్ సిబ్బంది. అయితే అసలు ప్రభుత్వ అదేశాలు లేకుండా పోడు జోలికి పారెస్ట్ సిబ్బంది పొయ్యేఅస్కారమే ఉండదు. ప్రభుత్వ అదేశాలను అమలు చెయ్యడం కోసమే పోవాల్సి వచ్చింది.అసలు ప్రభుత్వం ఏ సంవత్సరంలోపు పోడు సాగులో ఉన్నరైతులను గుర్తించి అ భూములకు హక్కుపత్రాలు ఇచ్చిఉంటే ఈ ఘర్షణ వాతావరణం ఏర్పడిఉండేది కాదనే అబిప్రాయం వ్యక్త మవుతుంది.ఈనెల 23న గొత్తికోయల వేటకొడవళ్లకు చంద్రుగొండ రేంజర్ శ్రీనివాసరావు బలైనాడు.ఈరేంజర్‌కు ముందు విదులు తర్వాతే కుటంబం అడవి రక్షణ కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా భరించేవాడు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం రేంజిలో దాదాపు 7సంత్సరాలు 2017వరకు డిఅర్‌ఓగా విదలు నిర్వహించిన సమయంలో అసలు అడవిని నరకకుండా చెయ్యడంలో కీలక భూమిక పోషించాడు. అడవిని అంటి పెట్టుకుని నిరంతరం ఉండేవాడు .దాదాపుగా కట్టెస్మగ్లింగ్ తగ్గిపోయింది. కర్ర లారీలు ఎద్దైనా వహనాం దొరికతే సీజ్ చేసేవారు. అదేవిదంగా ఇక్కడ పోలీసుల సహకారం కూడా అనువుగా ఉండటంతో కట్టడి చెయ్యగలిగాడు. ఈ ప్రాంతంలో మంచిపేరును సంపాదించుకొని ప్రమోషన్ రావడంతో పస్రాలింగాల రేంజ్‌కు వెళ్లడం అక్కడి నుండి చంద్రుగొండకు రావడం పోడుగిరిజనుల వేటకోడవళ్లకు ప్రాణాలు పోగొట్టుకున్నాడు. శ్రీనివాస్‌రావు మరణంను పారెస్ట్‌శాఖ జీర్ణించు కోలేకపోతున్నది.ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం చేసి ఉంటే తమ అదికారి చనిపోయి ఉండేవాడు కాదనే అబిప్రాయంంను వ్యక్తం చేస్తున్నారు.ఈ సంఘటన తర్వాత పారెస్ట్ శాఖలో కూడా కొంద భయాందోళనలు కన్పిస్తున్నాయి. మాకు కూడా తుపాకులు ఉండాల్సిందే ననే డిమాండ్ చేస్తున్నారు. రక్షణలేని ఈ ఉద్యోగంలో ఏలా ముందుకు సాగేది అందుకే ప్రభుత్వం నుండి స్పష్టమైన హమి వచ్చేవరకు తాము పోడు సర్వేలో పాల్గోనమని అదేవిదంగా గ్రామసభలకు కూడా హజరు కామని చెప్పడమే గాక గురువారం జరిగి పోడు గ్రామసభలకు పారెస్ట్ సిబ్బంది దూరంగా ఉన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పోడుకు శ్వాశిత పరిష్కారం, పారెస్ట్ సిబ్బందికి రక్షణ, అట్లనే అడవిని కాపాడం పై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందనే అబిప్రపాయం ప్రజలనుండి వ్యక్తమవుతుంది.

# తెలంగాణ మాటల మాంత్రికుడు కేసిఆర్

(మొదటి పేజీ తరువాయి..)

ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..కేసిఆర్ ప్రభుత్వ వూఖరిపై విరుచుకుపడ్డారు. కేసిఆర్ సిఎం అయిన తరువాత తెలంగాణలో రైతులను పూర్తిగా అప్పులపాలు చేవాడని, ఏవర్గాన్ని కూడా కేసిఆర్ ఆదుకోలేదని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి దోచుకోవడం దాచుకోవడం మాత్రమే తెలుసన్నారు. సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని అన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఏనాయకుడు కూడా ముందుకు రావడం లేదన్నారు. బిజేపి, కాంగ్రెస్ పార్టీలు ఉండి కూడా ఏమాత్రం లాభం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై పోరాటం చేయడం ప్రతిపక్షాలు మానేవాయన్నారు. తెలంగాణలో తన తండ్రి వైఎస్సార్ పథకాలను పూర్తిగా భ్రష్టు పట్టించారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను వెలుగులోకి తెచ్చింది వైఎస్సాఆర్ టిపి మాత్రమేనని అన్నారు. కేసిఆర్ సిఎం అయ్యారు అంటే కేవలం డబ్బు సంపాదన కోసమేనని అన్నారు. ఒకప్పుడు స్కూటర్ మీద తిరిగే కేసిఆర్ విమానాలను కొనే స్థాయికి ఎదిగారని అన్నారు. బంగారు తెలంగాణలో కేవలం కేసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందని విమర్శించారు. ప్రజలు రాజశేఖర్ రెడ్డి బిడ్డ షర్మిలాగా తనను ఆశీర్వదిస్తే కేసిఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందడుగులో ఉంటానని ఆమె కోరారు. షర్మిల వెంట వైఎస్సార్ టిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## తెరాస పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి

### నర్సింహులగూడెంలో కార్యకర్తలతో సమావేశం

ఐనవోలు,నవంబర్24,ప్రభాతవార్త

రాజకీయ పార్టీల్లో ఎదురులేని శక్తిగా టిఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి అన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాసారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో గురువారం పార్టీ అధ్యక్షుడు కట్కూరి బాబు ఆధ్వర్యంలో కార్యకర్తలతోసమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి శంకర్‌రెడ్డి హాజరై మాట్లాడారు.రాబోయే ఎన్నికల్లో ముచ్చటగా మూడో సారి నియోజకవర్గ గడ్డ మీద టిఆర్‌ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు ఆహర్నిశలు శ్రమించి ఎమ్మెల్యే రమేష్‌కి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని పిలుపునిచ్చారు.

గ్రామ ఇంచార్జీలుగా సింగారపు రాజు,మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంశావలీలను నియమించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో యాకయ్య, రఘోత్తమరెడ్డి, సురేందర్‌రెడ్డి, అమర్‌నాద్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, మహేందర్‌రావు, లక్ష్మణ్‌రావు, కొమురరెడ్డి, యాకుబ్‌రెడ్డి, కిరణ్, ఇల్లందుల రమేష్,సదానందం,రావుల భిక్షపతి,పోలేపాక వెంకటేష్,రాజు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

### మండల కాంగ్రెస్ పార్టీ డిమాండ్

ఎల్కతుర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసణ తెలిపి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిచ్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని స్థానిక డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, సిద్దిపేట జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మండల సుమన్ గౌడ్, సీనియర్ నాయకులు శనిగరం వెంకటేష్, కిసాన్ సెల్ నాయకులు పెండ్యాల తిరుతపి మాజీ గ్రామ అధ్యక్షులు పాక రమేష్ ఎస్సీ సెల్ నాయకులు ఏళ్తురి రత్నాకర్, బావుపేట ఎంపీటీసీ ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి సర్పంచ్ దాట్ల రాముడు, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీకాంత్, దాట్ల శ్రీకాంత్, దాట్ల దయాకర్, గుడెల్లి నవీన్ కుమార్, గోడిషాల నరేష్ గౌడ్, అంబాల రమేష్, సంతోష్ రెడ్డి, భూపతి రెడ్డి, బత్తిని రవీందర్ గౌడ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దాట్ల అలెక్స్ వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొని మండల డిప్యూటీ తహశీల్దార్‌కి వినతిపత్రాన్ని నాయకులు అందించారు.

# దయచూపని ధరణి

(మొదటి పేజీ తరువాయి..)

ఒకవేళ రైతు తన అవసరాల నిమిత్తం భూమి అమ్ముకోవడానికి రెవెన్యూ కార్యాలయానికి వెళ్తే అట్టి సర్వే నెంబర్‌లో ఆర్‌ఎస్‌ఆర్ ఎక్కువ ఉన్నట్లయితే భూ మి కొనుగోలు చేసుకున్న వ్యక్తులు భవిష్యత్‌లో ఎటువంటి చేర్పులు, మార్పులు చేసినా అందులో తనభూమి పోవాల్సిన పరిస్థితి. ఇది ఎదురైతే అందుకు రైతు తాను పూర్తి బాధ్యుడినని లిఖితపూర్వకంగా దరఖాస్తు చేసుకోవాల్సిన దుస్థితి ప్రస్తు తం ధరణి పోర్టల్‌లో నెలకొంది. ఇదిలా ఉండగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్ ద్వారా నూతన పాస్ పుస్తకాలను జారీ చేసి రైతుబంధు నిధులను పొందిన అనేక మంది రైతుల భూములు ప్రస్తుత ధరణి పోర్టల్‌లో గల్లంతు అవుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. వారసత్వంగా తమకు ఉండాల్సిన భూములు ఎలా తొలగిం పునకు గురిచేస్తారని సంబంధిత రెవెన్యూ అధి కారులను నిలదీస్తే ఎడిట్ ఆప్ష న్ తమ చేతుల్లో లేదని దాటవేస్తుండడంతో అన్నదాతలు పడుతున్న ఇక్కట్లు అన్ని ఇన్ని కావు. గతంలో రిజిస్ట్రేషన్ డ్యాక్యుమెంట్ల ద్వారా భూములు కొనుగోలు చేసి పెండింగ్ ముటేషన్ కింద మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకుంటే సదరు సర్వే నెంబర్‌లో ఉండాల్సిన భూమికంటే అదనంగా ఒక సెంటు భూమి ఉన్నా సదరు ముటేషన్‌ను రెవెన్యు అధికారులు తిరస్కరణకు గురిచేస్తున్నారు. ఫలితంగా వేల రూపాయలను రైతులు కోల్పోతున్నారు.

## గామాల్లో బిజెపిని భలోపేతం చేయాలి

దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త

గ్రామాల్లో భారతీయ జనతా పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కనిష్కఫంక్షన్ హాల్‌లో గురువారం బిజెపి మండల విస్తృత స్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ముగిసినా వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుందనుకుంటే ఒక్కరికి కూడా రాలేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు బిజెపికి మద్దతు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో బూత్ కమిటీలు, మండల కమిటీలు పటిష్ట పరచడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, దళిత మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్, నాయకుడు గొల్లపెల్లి రాము, వడ్డెపెల్లి కృష్ణ, అనగోని క్రాంతికుమార్, ఏరుకొండ కర్ణాకర్, పొలంపల్లి దేవేందర్‌రెడ్డి, పెంచాల సతీష్, సొడారపు సారంగపాణి, గొట్టెముక్కల సంజీవరెడ్డి, వెంకటయ్య, అన్న లింగన్న, కొలగాని రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మండల కమిటి ఎన్నిక

దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త

దుగ్గొండి మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడిగా ముసుకు రాజును కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని గిర్నిబావి వందన గార్డెన్‌లో గురువారం సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి గంగాడి అశోక్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు నర్సింగోజు బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు పుట్టపాక రాజేందర్, రమణాచారి, కోశాధికారి శ్రీరామోజు బిక్షపతి, సహాయ కార్యదర్శి లోనె తిరుపతి యాకయ్య, కమిటీ సభ్యులు చెన్నూరి మంజుల, స్వరూప, బుచ్చయ్య, రమేష్, బిక్షపతి, భగవాన్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక సిఐటియు డివిజన్ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, మండల కన్వీనర్ బోల్ల కొమురయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ హాస్పిటల్లో సమస్యలను పరిష్కరించాలి

హసన్‌పర్తి నవంబర్ 24ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని.డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్ డిమాండ్ చేశారు. గురువారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బాధితుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పి.హెచ్.సి నుంచి సివిల్ హస్పటల్ గా ప్రతిపాదనలు పొందిన ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి, రెండు డిక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి, స్వీపర్సు లేకపోవడం వల్ల హస్పటల్లో ఎక్కడ దుమ్ము చెత్త అకకడే ఉందని, వాచ్మెన్ లేకపోవడంతో రక్షణ లేకుండా పోయిందని, నీటి సమస్య ఉందని టియిలెట్స్ పరిశుభ్రంగా లేవని, 24 గ్రామాల్లో 8 ప్రాధమిక హెల్త్ సెంటర్ల ఉంటే అందులో సర్మినేట్ వైద్యులు లేరని, గతంలో ఇరువై పడకలు ఉంటే ఇప్పుడు భవనన శిధిలా వ్యవస్థలో ఉందని ప్రభుత్వం స్పందించి హస్పటల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ హసన్‌పర్తి మండల అధ్యక్షులు కుర్ర హర్ష, కార్యదర్శి వేలు సుమన్ నాయకులు లోకిని రమేస్, గొల్లపల్లి మౌనిక, పోతరాజు కర్ణ పాల్గొన్నారు.

# పంచాయతీ నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

## -లేనిపక్షంలో రాజీనామా చేస్తామని వార్డు సభ్యుల వెల్లడి

*గణపురం, నవంబర్ 24, ప్రభాతవార్త*

గణపురం మండలంలోని బస్వరాజుపల్లి గ్రామ పంచాయతీలో నిధులు దుర్వినియోగం అయ్యాయని గ్రామ వార్డు సభ్యులు కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా పాంచయతీ రాజ్ అధికారిణీ ఆశాలతకు ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ చెరుకు కుమార స్వామి గత నాలు సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకుండా 96లక్షల నిధులు స్వాహ చేవారని పేర్కొంటూ 10మంది గ్రామ వార్డు సభ్యులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామ



పంచాయతీలో సర్పంచ్ జరిపిన అవినీతి అక్రమాలపై కలెక్టర్‌కు వివరించారు. గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతిపై అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని, లేని పక్షంలో పది మంది వార్డు సభ్యులు తమ పదవులకు రాజీనామా చేస్తామని కలెక్టర్‌కు అందజేసిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ భవేశ్ మిశ్రా, బస్వ రాజుపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతిపై వెంటనే విచారణ జరిపిస్తామని, విచారణలో నిధులు దుర్వినియోగం నిరూపణ అయితే సంబంధిత సర్పంచ్‌పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటూ, దుర్వినియోగమైన నిధులను తిరిగి రికవరీ చేస్తామని వార్డు సభ్యులకు హామీ చిఛ్చారు. గతంలో జిల్లాలోని పలు గ్రామ పంచాయతీలలో నిధులు దుర్వినియోగంపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టి, నిధేల దుర్వినియోగం నిరూపణ కావడంతో పలువురు సర్పంచ్‌లపై వేటు వేసినట్లు కలెక్టర్ ఈసందర్భంగా వార్డు సభ్యులకు తెలియజేశారు.

# ధరణిని పూర్తిగా రద్దు చేయాలి

## -కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిన్నన్న
## -రైతు సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేయండి
## -రైతు సమస్యలపై తాసీల్దార్‌కు వినతి

*పలిమెల, నవంబర్ 24, ప్రభాతవార్త*

టిపిసిసి పిలుపు మేరకు ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు రైతు సమస్యలపై పలిమెల మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండెబోయిన చిన్నన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందెర రాజేందర్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా చిన్నన్న మాట్లాడుతూ..ధరణి వెబ్‌సైట్ పేరుతో భూరికార్డులను నిర్వహించే బాధ్యత ఒక విదేశీ కంపెనీకి అప్పజెప్పడం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నట్లు ప్రకటించారు. ధరణి విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు. 2006లో తెచ్చిన అటవీ భూముల హక్కుల చట్టం ప్రకారం అందరికీ భూమి హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.



కాంగ్రెస్ హయంలో పేదలకు ఆన్‌లైన్ చేసిన భూములను నిషేధిత జాబితా నుండి తొలగించి పట్టదారులకు ఉండే హక్కుకు సమానంగా ఆన్‌లైన్ చేసిన కూడా హక్కు కల్పించి సవరణ చేయాలన్నారు. 2004లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన పాలసీని అమలు చేయడానికి ప్రతి ఎకరం సర్వే చేసి రైతుల భూమి విస్తీర్ణన్ని నిర్ధారించి శాసనసభలో వెంటనే భూ టైటిల్ గ్యారంటీ చట్టం తీసుకురావాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటస్వామి, సుధాకర్, ఉమేష్, బక్కయ్య, బాలాజీ, మండల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు
# పుట్ట మధు పరామర్శ

*మల్హర్‌రావు, నవంబర్ 24, ప్రభాతవార్త*



మండలంలోని మల్లారం, పెద్దతూండ్ల, తాడిచర్ల తదితర గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన సూదాటి రామారావు, నేరేడుకొమ్మ నారాయణ రావు, కుర్రి లింగయ్య తదితర మృతుల కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు గురువారం పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, నాయకులు భూపెల్లి రాజు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, మండల నాయకులు కోట రవి, రామారావు, వాల యాదగిరి రావు, అజ్మీర సమ్మయ్య నాయక్, యూత్ అధ్యక్షుడు హరీష్, సర్పంచ్‌లు గోనె పద్మ, విజయ-నాగేశ్వర రావు, మమత, బూడిద సదానందం, బూడిద మల్లేష్, అక్కినవేని సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో గుర్తింపు సంఘం
# ఎన్నికలు నిర్వహించాలి

*భూపాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త*



సింగరేణి పరిశ్రమలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి ఏరియా బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017లో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించగా కాలపరిమితి 2019 వరకు మాత్రమే ఉండగా తెలంగాణ రాష్ట్రం సహకారంతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇంకా గుర్తింపు సంఘంగా కొనసాగుతుందని ఆరోపించారు. సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నప్పటికి ఎక్కడా ఓడిపోతామనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించటం లేదని అన్నారు. సింగరేణిలో ఇప్పటి వరకు కార్మికులకు సంబందించిన హక్కులను ఐఎన్‌టియుసి పోరాట కార్యక్రమాల ద్వారా సాధించటం జరిగిందని, సింగరేణిలో కార్మికులు ఐఎన్‌టియుసి పట్ల సానుభూతి తో ఉన్నారని త్వరలో జరిగే ఎన్నికల్లో విజయం సాధించటం ఖాయమని వెల్లడించారు. ఈ సమావేశంలో నాయకులు రఘుపతిరెడ్డి, బొద్దు అశోక్, బండి రాజయ్య, సిరంగి రాజయ్య పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ప్రజా సమస్యలను విస్మరించిన ప్రభుత్వం

*మల్హర్‌రావు, నవంబర్ 24, ప్రభాతవార్త*

ప్రజా సమస్యలను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గురువారం టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన తాడిచర్లలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ధరణి పోర్టల్‌ను రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని, రైతులు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌కు వినతిని అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, జిల్లా నాయకులు ఐత రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి, సర్పంచ్‌లు, సింగిల్ విండో డైరెక్టర్‌లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*ఐనవోలు,ప్రభాతవార్త*

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఐనవోలు ఎస్సై గుగులోతు వెంకన్న గురువారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నందనం ఆకేరు వాగు నుండి ఇసుక తరలిస్తున్న క్రమంలో వనమాలకనపర్తి గ్రామంలో ఒక ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించి అట్టి యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.అక్రమంగా ఇసుక తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

## కారు ఢీకొని విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ మృతి

*దంతాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త*



వెనుకభాగం నుండి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న లైన్ ఇన్‌స్పెక్టర్ పనస వీరయ్య (55) ఖమ్మం నుండి వరంగల్ వెళ్తున్న కారు ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం మండల శివారు ప్రాంతంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన పనస వీరయ్య మండలంలోని పెద్ద నాగారం గ్రామంలో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే నర్సింహుల పేట ప్రాంతం నుండి దంతాలపల్లికి స్వామి మాల ధరించి భిక్ష చేయడం కోసం వస్తున్న క్రమంలో అతివేగంగా వస్తున్న కారు వీరయ్యను ఢీకొనగా తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారన్నారు. మృతునికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జగదీష్ అన్నారు.

## ట్రాక్టర్ దొంగల ముఠా అరెస్టు

### తొర్రూరు డిఎస్పీ రఘు

*దంతాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త*



గత వారం రోజుల క్రితం మండలంలోని బీరిశెట్టి గూడెం గ్రామంలో రాత్రి వేళల్లో రైతులు ఇళ్ల ముందు ఉన్న ట్రాక్టర్‌తో పాటు ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని మరో ట్రాక్టర్‌ను, రాయపర్తి మండలం, జగన్నాధపల్లి గ్రామానికి చెందిన రాపోలు రమేష్, తిరుమాలాయపల్లి గ్రామానికి చెందిన వల్లపు రాజు, రాపోలు నవీన్‌లు దొంగలించినగా గురువారం మండలంలోని బొడ్లాడ గ్రామ శివారు క్రాస్‌రోడ్డు వద్ద ఎస్సై జగదీష్ ఆధ్వర్యంల పోలీసులు తనిఖీ చేస్తుండగా వీరు పట్టుబడ్డారన్నారు. వీరిని పూర్తిగా విచారణ చేసి రిమాండుకు పంపించామన్నారు. ఈ సమావేశంలో సిఐ సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి

### -జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి

*చిట్యాల, నవంబర్ 24, ప్రభాతవార్త*

రైతులు ఉత్పత్తి చేసిన ధన్యాన్ని మధ్య దళారులకు విక్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని ఎంపిపి దావు వినోద, టేకుమట్ల జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి తెలిపారు. మండలంలోని గిద్దెముత్తారం, అందుకుతండా గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాలలో ధాన్యానికి మద్దతు ధర కల్పించడం జరుగుతుందని వారు తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించిన రైతులకు డబ్బులను నేరుగా వారి ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని వారు తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించిన రైతులకు డబ్బులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పులి సునీత-అంజిరెడ్డి, పోలవేన పోషాలు, భాస్కర్, ఎంపిటీసీలు పప్పుల విజయలక్ష్మీ సంజీవ్, సుజాత-రాజు, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ గణపతి, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, సిఈఓ మెరుగు మొగిలి, డైరెక్టర్‌లు, పాల్గొన్నారు.

## ధరణి వ్యవసాయ పోడు భూముల సమస్యల పై పోరుబాట

### వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్

*హసన్‌పర్తి నవంబర్ 24 ప్రభాతవార్త:*

ధరణి వ్యవసాయ పోడు భూముల సమస్యలపై హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ ఆఫీస్ ముట్టడి ధరణి సమస్యల పరిష్కరం కోసం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్ ముఖ్యఅతిధిగా పాల్గొని తహసీల్దార్ కు కాంగ్రస్ పార్టీ తరపున లేఖ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక అవినీతి పలుపడుతున్న ధరణి పోర్డులను రద్దు చేయాలనీ సామాన్య రైతులకు న్యాయం చేకూరాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేసారు. వెబ్సైట్ పేరుతో భూ రికార్డులను నిర్వహించే బాధ్యత ఒక విదేశి కంపెనికి అప్పజేప్పడం కాంగ్రస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని నిజాం కాలం నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాడే వరకు భూమి రికార్డుల నిర్వహసపూర్తిక చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అధీనంలో ఉండేవి అప్పుడు కూడా



పూర్వం విధానాన్నే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. 2004 కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రస్ ప్రభుత్వం ఇచ్చిన పాలసీని అమలు చేమడానికి ప్రతి ఎకరం సర్వే చేసి రైతుల భూమి విస్తీర్ణాన్ని నిర్ధారించి రాష్ట్ర శాసన సభలో వేంటనే భూమి టైటిల్ గారెంటిచట్టం తేవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రవళి రెడ్డి, హన్మకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, హన్మకొండ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగేళ్ల పెల్లి తిరుపతి రెడ్డి 66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మండల యూత్ అధ్యక్షుడు తాళ్ల మధు, మాజీ అధ్యక్షులు, వెంకలస్వామి, జన్నురవీందర్, జన్ను వెంకన్న, రమేష్ మురళి, మైకల్ మండల ఉపాధ్యక్షులు రమేష్, మండల యూత్ అధ్యక్షులు రంజిత్, 1వ డివిజన్ అధ్యక్షుడు భరత్ కిషోర్ 2 డివిజన్ అధ్యక్షలు రవి, అధ్యక్షులు భీరం, సీతంపేట గాందీ మండల ఎస్సీల సెల్ అధ్యక్షులు రామచందయాకర్, పోన్నాల రఘు 52 డివిజన్ మాజీ సర్పంచ్ సారంగపాణి , జోరుక పూల బైరాన్ పల్లి రుద్రారపు అనిల్ సుధన్ పల్లి రాజు నరేస్ జమగిరి ప్రభాకర్ నాగారం తిరుపతిరెడ్డి రాజి రెడ్డి అన్న సాగర్ చంటి రెడ్డి సీనియర్ నాయకులు బోడ బాబు తదితరుతు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానం రద్దు కోరుతూ బైక్ ర్యాలీ

### జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్

*వరంగల్ నవంబర్ 24ప్రభాతవార్త:*

వరంగల్ జిల్లా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 17వ అఖిల భారత మహసభల సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ 17వ ఆల్ ఇండియా మహసభల సందర్భంగా నూతన జాతీయ విద్య విధానం రద్దు చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించామన్నారు. నూతన జాతీయ విద్య విధానం ద్వారా పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష లాగా ఉండే పరిస్థితి ఉందన్నారు. విద్యలో ప్రైవేటీకరణ కాషాయికరణ కార్పొరేటికరణ చేయడం తో పేద విద్యర్థులను విద్యకు దూరం చేసే విధంగా ఈ కేంద్రం ప్రభుత్వం నూతన జాతీయ విద్య విధానాన్ని తీసుకువచ్చి విద్యార్థులలో జ్యోతిష్యాన్ని మత మౌఢ్యాన్ని జప్పించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. తక్షణమే ఈనూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని లేనియేడల పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, కార్తిక్, రాకేష్, అఖిల్, బిలు, సతీష్, నవీన్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతూ ఉంటే నిర్లక్ష్యం ఎందుకు వహించినట్లు

### ఇల్లు లేని పేదలకు స్థలాలు పంచితే తప్పా...?

### సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి

*ఎల్కతుర్తి, నవంబర్ 24, ప్రభాతవార్త*

ఎల్కతుర్తి మండలంలోని సూరారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములు చెరువు శిఖం సర్వే నెం. 774 సూరారం శివారులో ఉన్న 566 సర్వే నెంబర్లలో కొంతమంది పెత్తందారి వ్యవస్థ ప్రభుత్వ భూములను సేద్యం చేసుకొని కబ్జా చేసుకుంటే విచ్చలవిడిగా ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం అవుతా ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం హాస్యస్పదంగా మారిందని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో అన్నారు. ఆయన మాట్లాడుతూ కూడు గుడనడ నీడ లేని సామాజిక వర్గాలతో పాటు అన్ని కులాలను తీసుకొని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని గుడిసెలు వేస్తున్న క్రమంలో ప్రభుత్వం మాపై కేసులు పెట్టడం హాస్యస్పదంగా మారిందన్నారు. ప్రభుత్వం ఇల్లులేని వారికి ఇండ్లు కల్పించే బాధ్యత ఉన్నప్పటికీ ప్రభుత్వం ఈ రోజు ఎనిమిది సంవత్సరాల నుంచి ఒక్క ఇల్లు ఇవ్వని పాపాన పోలేదన్నారు. డబుల్ బెడ్ రూం మూడెకరాల భూమి తదితర అంశాలను చూస్తే ఓట్ల కోసమే ప్రభుత్వాలు గద్దెనెక్కడం కోసంపార్టీలు పోటీ పడుతున్నాయని ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాపై ఎన్ని కేసులుపెట్టినా ఎన్ని ఏళ్ల జైలు పెట్టున ప్రజల వైపు ఉంటామని ప్రజలకు గూడుగుడ్డ నివాసం ఏర్పాటు చేసే బాధ్యత కమ్యూనిస్టు పార్టీపై ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీ పేదల కోసం జీవించే పార్టీ అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి రాష్ట్ర నాయకులు ఆధరి శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉట్కూరి రాములు కర్రే లక్ష్మణ్ ఆరేపల్లి చంద్రమౌళి, నిమ్మల మనోహర్ మంచాల తిరుపతి, రమాదేవి, భాషపైన సంతోష్, తండ మొందయ్యకంచర్ల సదానందం పట్నం స్వామి ప్రశాంత్ రవీందర్ తదితరులు ఎర్ర జెండాలు పాతి ప్రజలకు పక్షపాతిగా నిలిచారు.

## విలేకరిపై వాల్‌పోస్టర్ల కలకలం

### -ప్రాణ భయంతో బాధితుల కరపత్రం విడుదల

*భీమదేవరపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త*

ముల్కనూర్ గ్రామపంచాయితీ గోడపై తహశీల్దార్‌కార్యాలయ గోడ విలేఖరి పై వాల్‌పోస్టర్లు వెలవడంతో కలకలం కలిగింది. గురువారం ముల్కనూర్ గ్రామానికిచెందిన మాదుగులపద్మ అనే బాధితురాలు పోస్టర్‌పై తెలిపిన వివరాలు తన అత్త మామ నర్సయ్య లక్ష్మీ మరణించడంతో వారసత్వ భూమి కాగితాలు సరిగా లేవని ఒరిజినల్ పట్టా పాస్‌బుక్ ఇప్పిస్తానని డీపీఆర్ ఛానల్ విలేకరి డొక్కా ప్రభాకర్ 2007, 2019 సంవత్సరాల్లో ఒరిజినల్ బుక్కులు ఇచ్చినందుకుగాను 5 గుంటల భూమి ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకొని విలేకరి ముసుగులో తమ వారసత్వ భూమి సర్వే నెంబర్ అయిన 121/ఎ/2, 121/ఎ/3, 121/సి/1బి, 121/సి/1సి, 121/డి/1బి, 121/డి/1సి మూడెకరాల 5 గుంటల భూమిని విలేకరి ముసుగులో తమ కుటుంబాన్ని మోసం చేసి భయభ్రాంతులకు గురిచేస్తూ రిజిస్ట్రేషన్ చేసుకుని మా భూమి మాకు ఇవ్వమని అడిగినందుకు రూ. 50 వేలు ఇస్తే మీ కుటుంబాన్ని మొత్తం చంపడానికి మనుషులున్నారని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని వాల్ పోస్టర్లు కరపత్రాల ద్వారా అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలకు వాల్‌పోస్టర్లలో బాధితురాలు మాదుగుల పద్మ పేరు గోడలపై వెలిశాయి.

## ప్రజల సమస్యలు పరిష్కరించడం లో ప్రభుత్వం విఫలం

### జిల్లా అధ్యక్షులు సిహెచ్ రంగయ్య

*మాముసూర్ నవంబర్ 24ప్రభాతవార్త:*

ఖిలా వరంగల్ మండల రెవెన్యూ కార్యలయం వద్ద జిల్లా లోని అన్ని ప్రజా సంఘాల అధ్వర్యంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించి ఖిలా వరంగల్ మండల ఎంఆర్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్మక్షుడు చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించడం లో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. వరంగల్ తూర్పులో వేలాది మంది పేదలకు ఇంటి స్దలాలు లేక కిరాయి కొంపలే దిక్కుగా అద్దెలు కట్టలేక అనుక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైన పేద ప్రజలందరికి ప్రభుత్వ భూమిలో పక్క ఇల్లు, హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. ఎం. సాగర్ సీఐటీయూ జిల్లా నాయకులు మాట్లాడుతూ జక్కలొద్ది మరియు బెస్తం చెరువు ప్రాంతాలలో గుడుసేలు వేసుకున్న పేదలకు ఇంటి స్దలాలు, పక్క ఇల్లు ఇచ్చి ఆదుకోవాలి అన్నారు. కనీస సౌకర్యాల కోసం అధికారులకు చెప్పినకూడ ఎవ్వరు పట్టించుకునేటువంటి పరిస్దితి లేదని ఇప్పటికైనా




గుడిసే వాసులకు కనీస సౌకర్యాలు కల్పించలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి వాగ్దానాలు మరిచారని పేద ప్రజలకి మాయమాటాలు చెప్పడం తప్ప పేద వారికి న్యాయం చేసే ఉద్దేశం లేదన్నారు. ప్రభుత్వ భూములలో పేదల గుడిసేలకు ఒక్క న్యాయం భూకబ్జా దారులకు ఒక్క న్యాయమా ఈన్నారు. ప్రజాల బాధలు పరిష్కరించాలని లేకపోతే ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఏరియా కన్వీనర్ గణేపాక ఓదెలు, ఐద్వ మఎహిళా సంఘం ఏరియా కార్యదర్శి ప్రత్యుష, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాంబమూర్తి కెవిపిఎస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్, జన్ను భరత్ అజ్జు అతిక్ సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు రాజు అనిల్ బాబురావు రఘుపతి ప్రకాష్ విజయ్ అనిల్ రాధిక బ్లేసి కవిత దీప ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# కేయూ సెంటర్ ఫర్ మెటీరియల్స్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీతో ఒప్పందం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు24 ప్రభాతవార్త :**

మరో ప్రతిష్టాత్మకసంస్థతో కాకతీయ యూనివర్శిటీ అవగాహన ఒప్పందం కుదుర్చు కుంది. చర్లపల్లి హైదరాబాద్‌లోని భారత ప్రభుత్వ సంస్థ అయిన సెంటర్ ఫరన మెటీరి యల్స్ ఎలక్ట్రానిక్స్ టెక్నాలజి (సీఎంఇటి)తో గురువారం వైస్‌ఛాన్సలర్ ఆచార్య టి.రమేష్ సమక్షంలో సిమెట్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రతీష్, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా అకాడమిక్, పరిశోధ నలో ఇరుసంస్థలు సహకరించు కుంటాయని, దీనిద్వారా నూతన అంశాలు ఇటు



బోధనాసిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులకు ఉపయోగపడుతాయని మరిన్ని అకాడమిక్ కార్యక్రమాలు సంయుక్తంగా నిర్వహించవచ్చునని సీమాట్ సంస్థ యొక్క వనరులను వినియో గించుకునే వీలు ఉంటుందని, ఇక్కడి విద్యార్థులకు నూతన అంశాలపై శిక్షణకు అవకాశం ఉంటుందని, ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణ, సెమి కండక్టర్‌ల కొరత దీనిపై పరిశో ధనకు నాణ్యమైన పరిశో ధనలకు విలువైన ప్రయోగశాలను వినియో గించుకునే అవకాశం ఉంటు ందని, వీసీ ఆచార్య టి.రమేష్ తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగాల డీన్ ఆచార్య టి.శ్రీనివా సులు ఉన్నారు.

## చనిపోయిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

**వరంగల్ క్రైమ్ నవంబర్ 24ప్రభాతవార్త:**



రోడు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి గురువారం ఆర్థిక సాయం చెక్కులను అందజేసారు. గుండాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బుట్టి సంతోష్ ఈసంవత్సరం ఫిబ్రవరి 12వ తేదిన విధులు నిర్వహించుకోని గుండాల నుండి జనగామకు ద్విచక్ర వాహనం పై వస్తున్న క్రమంలో రోడు ప్రమాదానికి గురైన మృతి చెందాడు. మరణించిన కానిస్టేబుల్ కు చెందిచ జీతం ఎస్.బి.ఐ బ్యాంకులో జమ అవుతుందడంతో బ్యాంక్ యజామన్యం మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ సాలరీ ప్యాకేజ్ క్రింద 30 లక్షల రూపాయలతో పాటు రోడ్డు ప్రమాదం భీమా క్రింద మరో 20 లక్షలు మొత్తం 50 లక్షల రూపాయల ఆర్థికసాయం చేసేందుకు ఎస్.బి.ఐ బ్యాంక్ యాజమాన్యం ముందుకు వచ్చింది. ఈ ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను ప్రస్తుతం సంగెం మండలం గవిచర్ల గ్రామంలో నివాసం వుంటున్న మరణించిన కానిస్టేబుల్ సంతోష్ తల్లిదండ్రులు వెంకటయ్య, కొమురమ్మలకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి.ఐ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ వివేక్ చంద్ర జైస్వాల్, రీజినల్ మేనేజర్ హరికృష్ణ దండోటికార్, ఏ.జి.యం శంకర్ గూగూలోత్, బ్రాంచ్ మేనేజర్ సంతోష్ కొలిపాక, ఎస్,బి.ఐ జనరల్ ఇన్సూరేన్స్ వరంగల్ అధికారి దేవేందర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు స్నేహాభావంతో మెలగాలి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు24 ప్రభాతవార్త :**



విద్యార్థిని విద్యార్థులు స్నేహాభావంతో కలిసిమెలిసి ఉండాలి అని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. గురువారం కళాశాల బీఏ విభాగం జూనియర్, సీనియర్ విద్యార్థుల మధ్య ఐక్యత భావాన్ని పెంపొందించడానికి ఏర్పాటుచేసిన సమైక్యత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు జూనియర్ సీనియర్ అనకుండా అందరు కలిసికట్టుగా ఉండాలని, వ్యక్తిగతంగా ఒకరిపై ఒకరు అవనాభావ సంబంధాలు పెంపొందించుకోవడానికి ప్రయత్నం చేయాలని, ర్యాగింగ్ ఇతరత్ర చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపడితే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, బీఏవిభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్‌కుమార్, డాక్టర్ భిక్షపతి, డాక్టర్ చారి, డాక్టర్ దాస్, డాక్టర్ చిర్రరాజు, డాక్టర్ సదాశివ, సదానందం, సంజీవ్, చందులాల్, తదితరులు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెరాస గూటికి బిజేపి యువ నేత

**హసన్‌పర్తి నవంబర్ 24ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ కు చెందిన బిజెపి యువ మోర్చ జిల్లా కార్యదర్శి కందుకూరి సాయి చందు సెల్పి ఫాషన్ అధినేత పావుశెట్టి వినయ్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో వర్దన్నపేట నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత, వర్దన్నపేట శాసన సభ్యులు అరూరి రమేష్ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరడం జరిగింది. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువ కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. అనతంరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంక్షేమ పథకాలకు ఆకర్శితులై యువత ముందుకు రావడంచాలా సంతోషకరమైన విషమం అన్నారు. పార్టీలో చేరిన వారిలో గుండమీది విజయ మోహన్, గౌరిశెట్టి శ్రీనివాస్, మొట్టు గణేష్, సూర్య, తదితరులు ఉన్నారు.

## తూర్పు ఎమ్మెల్యేను కలిసిన దివ్యాంగుల బృందం

**వరంగల్ నవంబర్ 24ప్రభాతవార్త:**



నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం గురువారం దివ్యాంగుల సంఘం గౌరవ అధ్యక్షులు, తూర్పు నియోజక వర్గం శాసనసభ్యులు నన్నపునేని నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన లెటర్ పాడ్ ను ఆవిష్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. దివ్యాంగుల నూతన కమిటీతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ దివ్యాంగులకు అన్ని విదాలుగా అండగా నిలుస్తూ, దివ్యాంగుల సంక్షేమానికి పెద్దపీట మేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యవస్థాపక అద్యక్షుడు ఎండి అజీం, జిల్లా అద్యక్షులు బండి చక్రపాణి, ప్రధాన కార్యదర్శి అంబటి రాజేందర్, కోశాధికారి గై సతీష్ ఉపాద్యక్షులు పాకాల మనోహర్, సహయ కార్యదర్శి రచ్చ శ్రీధర్, బత్తిని రాజు, మహిళా కార్యదర్శులు అడ్లూరు వాణి, సంగి సునిత, తాడిశేటి జ్యోతి, ప్రచార కార్యదర్శులు అబ్దుల్ షబ్బీర్ సిరిపురపు రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు పుప్పాల రమేష్, రాగి వేణుగోపాల్, డికొండ సాయిరాం, సింగారపు మురళి, సయ్యద్‌అసద్, కలకోట వంశి తదితరులు పాల్గొన్నారు.

## 55డివిజన్ టీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**హసన్‌పర్తి నవంబర్ 24ప్రభాతవార్త:**

వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాల మేరకు గురువారం భీయారం గ్రామంలో 55వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాంగగా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో 55వడివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు నిర్వహించారు. పలు అభివృద్ధి పనులపై పార్టీ గురించి కార్యకర్తలతో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి సభ్యులు సంగాల విక్టరీ బాబు, 55వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అటికం రవీందర్, ఎర్రగుట్ట చైర్మన్, చింతల లక్ష్మణ్,



భీమారం గ్రామ శాఖ అధ్యక్షులు రాయికంటి సురేష్,డివిజన్ ప్రదాన కార్యదర్శి .నాయకపు శ్రీనివాస్, పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ సదస్సుకు డాక్టర్ రాజ్‌కుమార్‌కు ఆహ్వానం

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు24 ప్రభాతవార్త :**



ఈనెల 25నుంచి 28మధ్య ధర్మశాల, హిమిచల్‌ప్రదేశ్‌లోని సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ హిమాచల్‌ప్రదేశ్, ఇండియన్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ కాంగ్రెస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న నాలుగురోజుల ఇండిజీనియస్ అండ్ కల్చరల్ టూరిజం: ఎన్విజియనింగ్ పీస్ అండ్ డెవలప్‌మెంట్ ఫర్ కమ్యునిటి వెల్‌బీయింగ్ అనే అంశంపై జరుగుతున్న 12వ అంతర్జాతీయ సదస్సులో కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర టూరిజం విభాగ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌కు ఆహ్వానం అందింది. ఈ సదస్సులో పిలిగ్రిమేజ్ టూరిజం ఇన్ ఇండియా చాలెంజెస్ అండ్ అపార్చునిటీస్ అనే అంశంపై పత్ర సమర్పణ చేస్తున్నట్లు, ప్రతిష్టాత్మక ఈ అంతర్జాతీయ సదస్సులో పత్ర సమర్పణ ఒక గొప్ప అవకాశం అని డాక్టర్ రాజ్‌కుమార్ తెలిపారు. పలువురు బోధన బోధనేతరసిబ్బంది పరిశోధకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

### హజరైన కార్పోరేటర్ గద్దె బాబు

**మామునూర్ నవంబర్ 24ప్రభాతవార్త:**



పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో 17వ డివిజన్ బొల్లికుంటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ముఖ్యఅతిధిగా హజరై వినాయక రైతు మాక్స్ బొల్లికుంట అధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపతి రైతు పండించిన పంటను మధ్య దళారులకు అమ్మకుండ ప్రభుత్వమే మద్దతు ధర తో రైతుల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోలు చేస్తుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ కేడల జనార్ధన్, వైస్ చైన్మన్ భూమత రామస్వామి, నోడల్, ఆఫీసర్ నాగనారయణ, ఎ.ఓ సత్య ప్రకాష్, మార్కెట్ డైరెక్టర్ తుమ్మ రవీందర్‌రెడ్డి, మండల్ రైతు కోర్డానేటర్ తరగల ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు కత్తెరపల్లి దామోదర్, సీనియర్ నాయకులు బింబిరి బాబురావు, బివిజన్ యూత్ అధ్యక్షులు నరేందర్, డైరెక్టర్ దొంతి వేమన రెడ్డి, పసునూరి బిక్షపతి, పరుశురాములు, కృష్ణారెడ్డి, వీరారెడ్డి, ఎల్లాగౌడ్, వాసిరెడ్డి, రవీందర్‌రెడ్డి, కుమార్, సమ్మక్క, సరిత, పద్మ, మమత, తిరుమల, సుజాత, అనిత, శ్రీకాంత్, నవీన్, రాజేష్, ప్రభాకర్, ఏలియా, అంబేద్కర్, హమాలీలు, రైతులు మహిళలు పాల్గొన్నారు.




## పాఖాల ఆయకట్టు తైబంది ఖరారు

*నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త*



పాఖాల ఆయకట్టు తైబందిలో ప్రస్తుతం నీటి నిల్వ 2.594 టీఎంసి ఉండటంతో త్వరలో చేపట్టబోయే పాఖాల ఆధునీకరణ పనుల దృష్ట్యా పలు కాల్వల యొక్క రబీ తైబందిని గురువారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జాలుబందం, తుంగబందం, పసునూరు కాల్వ, మాటువీరారాం కాల్వల క్రింద మొత్తం 18193 ఎకరాల, 14500 ఎకరాలకు తైబంది నిర్వహించారు. ఆయకట్టు రైతులు డిసెంబర్ 15 లోపు నారు పోసుకొని జనవరి మొదటి వారంలో నాటు వేయాలని సూచించారు. పంట పూర్తి అయిన పనులను ఆధునీకరణ చేయనున్నట్లు ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగుతోలు రామస్వామినాయక్, ఖానాపురం మండల ప్రజా ప్రతినిధులు, నీటి పారుదల డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

## బాపునగర్‌లో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

*చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త*



మండలంలోని బాపునగర్ గ్రామంలో గురువారం వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేశారు. చలితీవ్రత పెరగడంతో వృద్ధులు ఇబ్బందులు పడుతున్నందున వారికి తనవంతు సహకారం అందించేందుకు మండలంలోని సూరిపల్లి గ్రామానికి చెందిన దాత పల్లెపోతుల లక్ష్మీనర్సయ్య ముందుకు వచ్చారు. తోట మహేందర్ గ్రామ సర్పంచ్ బాదావత్ మంగమ్మ మేగ్యానాయక్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పేద వృద్ధులకు ఇలాంటి సహకారం అందించడం అభినందనీయమన్నారు. దాత గతంలో సైతం ఎంతో మందికి తనవంతు చేయూత అందించాడన్నారు. ఎలాంటి స్వార్ధ ్యం లేకుండా నిరుపేదలకు అండగా నిలుస్తున్న దాతకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరిపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అక్కడ రాత్రి బస చేస్తుందని అనంతరం నర్సంపేట మండలం రామ్‌నరగ్‌కు మరుసటి రోజు బయలు దేరుతుందని ఆయన పేర్కొన్నారు. ఈప్రజాప్రస్థాన పాదయాత్రలో మండల ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా అమరేందర్‌రెడ్డి, బూర సుదర్శన్, ఓదెల రవి, కీసర రాంబాబు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నేత్రాలతో నేరాలను అరికట్టవచ్చు

*దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త*

నిఘా నేత్రాలతో నేరాలను అరికట్టవచ్చని ఈస్ట్‌జోన్ డీసీపీ వెంకటలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో నిఘా నేత్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఒక్క నిఘా నేత్రం వంద పోలీసులతో సమానమన్నారు. ప్రతి వాహనదారుడు తలకు హెల్మెట్ పెట్టుకొని ద్విచక్ర వాహనం నడుపాలన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు

# రైతు సమస్యలపై గలమెత్తిన కాంగ్రెస్ పార్టీ

## పట్టణంలో భారీ ర్యాలీ నిరసన

*నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రదేష్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో గురువారం నర్సంపేట పట్టణ పార్టీ అద్యక్షుడు బత్తిని రాజ, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బాల రమణారెడ్డిల ఆధ్వర్యంలో రైతు ప్రజా సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సాంబయ్య, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతిలు మాట్లాడుతూ ధరణి పోర్టల్, రుణమాఫీ, రైతుబంధు, పోడు భూముల సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరు సరికాదని టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వ్యాపారస్తులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, టిఆర్ఎస్ పార్టీ వ్యక్తులతో కుమ్మక్కయి తరగు పెరుగుతో క్వింటాకు 8 నుంచి పది కిలలో తీస్తూ రైతులను



మోసం చేస్తున్నారన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో వచ్చే వరి ధాన్యాన్ని ఎలాంటి శరతులు లేకుండా, తరగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. నర్సంపేట ప్రాంతంలోని మాదన్నపేటచెరువు, పాఖాలచెరువు పెద్దకుంటల క్రింద కాల్వలను ఉప కాల్వలను వెంటనే మరమ్మత్తులు చేసి రబీ పంట సాగుకు తైబంది ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మహేశ్వరం గ్రామ సర్పంచ్ మాద్దుల కవిత నరింజన్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్, కుమార్, ములుకల వినోద సాంబయ్య, ఓర్సు అంజలి, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మాబాయి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి త ఎమ్మలపల్లి సందీప్, మండల కిసాన్ అధ్యక్షుడు చిదురాల రాం రెడ్డి, నాయకులు చంద్రమౌళి, గాజుల రమేష్, ఓర్సు సాంబయ్య, ములుకల మనీష్, పంబి వంశీ కృష్ణ, చిప్ప నాగ, గొర్రె నవీన్, మురళి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.




**దుగ్గొండిలో....**ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెవర్చేడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట బ్లాక్ కా ంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం స్థానిక కార్యాలయం ముందు కాంగ్రెస్ నాయకులు గురువారం ధర్నా చేసి ఎంఆర్వో సంపత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫి చేసి నూతనంగా రుణాలు మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. ధరణి పేరుతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్య మానవుడిపై పెనుభారం మోపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం డిజిల్, పెట్రోల్ ధరలు పెంచి సామాన్య మానవుడు కొనలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు ఎర్రల్ల బాబు, నాయకులు హంస రాంమూర్తి, రామారావు, గిన్నె నర్సింహస్వామి, సొడారపు బాలయ్య, బొనగాని యాగయ్య, రాజిరెడ్డి, వేముల ఇంద్రదేవ్, బిక్షపతి, శ్రీనివాస్‌రెడ్డి, హింగోలి రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు. **నెక్కొండలో....**మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్‌కి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ ధరణి పోర్టల్‌లో రైతు బీమా రుణమాఫి రైతుబంధు పోడు భముల పరిష్కారం వెంటనే లక్ష రూపాయల రుణమాఫి చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నెక్కొండ కిసాన్ సెల్ అద్యక్షులు గై. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. **నల్లబెల్లిలో....** టిపిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యుడు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండలంలోని శనిగరం క్రాస్ రోడ్డు జాతీయ రహదారిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధనాలకు వ్యతిరేకంగా గురువారం రాస్తారోకో నిర్వహించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రైతు రుణమాఫీ ఏకాలంలో చేయడంతో పాటు సబ్సిడి, ఉచితంగా ఎరువులను అందించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మాలోతు చరణ్‌సింగ్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చార్ల శివారెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అద్యక్షులు చెలుపూరి జ్యోతి, పార్టీ కార్యకర్తలు, నాయకులు, యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు , కార్యకర్తలు సుమారు 300 మంది పాల్గొన్నారు.

## ప్రజా ప్రస్థాన పాదయాత్రను విజయవంతం చేయాలి

*నల్లబెల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త*

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపడుతున్న ప్రజాప్రస్థానం పాదయాత్రను విజయవంతం చేయాలని నల్లబెల్లి మండల ప్రజలకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాడెం శాంతికుమార్ కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజన్న సంక్షేమ పాలనను అందించాలని సుదర్ఘ పాదయాత్ర చేస్తున్న షర్మిల నల్లబెల్లి మండలంలోని బోల్లోనిపల్లికి శనివారం రోజు రావడం జరుగుతుందని అక్కడి నుండి పాదయాత్ర ప్రారంభించి రామథీర్ధం, బిల్యానాయక్‌తండా, శనిగరం, నల్లబెల్లి మండల కేంద్రం మీదుగా కొండాయిల్‌పల్లికి చేరుకొని అక్కడ రాత్రి బస చేస్తుందని అనంతరం



నర్సంపేట మండలం రామ్‌నరగ్‌కు మరుసటి రోజు బయలు దేరుతుందని ఆయన పేర్కొన్నారు.

## గ్రామాల్లో బిజెపిని భలోపేతం చేయాలి

*దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త*

గ్రామాల్లో భారతీయ జనతా పార్టీని భలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావి కనీష్కఫంక్షన్ హాల్‌లో గురువారం బిజెపి మండల విస్తృత స్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ముగిసినా వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇంటికో ఉద్యోగం వస్తుందనుకుంటే ఒక్కరికి కూడా రాలేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు బిజెపికి మద్దతు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో బూత్ కమిటీలు, మండల కమిటీలు పటిష్ట పరచడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, దళిత మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్, నాయకుడు గొల్లపెల్లి రాము, వడ్డెపెల్లి కృష్ణ, అనగోని క్రాంతికుమార్, ఏరుకొండ కర్ణాకర్, పొలంపల్లి దేవేందర్‌రెడ్డి, పెంచాల సతీష్, సొడారపు సారంగపాణి, గొట్టెముక్కల సంజీవరెడ్డి, వెంకటయ్య, అన్న లింగన్న, కొలగాని రవి తదితరులు పాల్గొన్నారు.






# ధరణితో రైతుల పొట్టకొడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

## ఖాస్తులో ఉన్న రైతులకు రైతు బంధు ఇవ్వాలి
## ఏక కాలంలో రైతులకు రుణం మాఫీ చేయాలి
## కాంగ్రేస్ పార్టీ టిపిసిసి సభ్యులు మల్లాడి రాంరెడ్డి
## ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి

ములుగు, నవంబర్ 24, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్లో కాంగ్రేస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ధర్నా, రాస్తారోకో నిర్వహించి అనంతరం స్థానిక తహసీల్దార్ మంజుల కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి, వ్యవసాయం, రైతుల సమస్యలపై సీఎస్‌కు వినతి పత్రం అందజేశామని, రైతుల కష్టాలు వివరించామని అన్నారు. కూర్చోవడానికి సచివాలయం లేదని, కలవడానికి సిఎం లేడని వివిధ సామాజిక వర్గాల సమస్యలపై కొట్లాడుతున్న సంఘాలకు ఎనిమిదేళ్లుగా సిఎం దర్శనం లేదని వారు ఆవేదన చెందారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజలకు అందు బాటులో ఉండాలని, సమస్యలపై దృష్టి సారించాలని, ధరణి పోర్టల్ నిర్వహి స్తున్నది ప్రభుత్వం కాదని సిఎం ప్రజల ఆస్తుల వివరాలను ప్రైవేటు కంపెనీ లకు దారాదత్తం చేశారని తెలిపారు. వ్యక్తుల ఆస్తుల వివరాల సమాచారం రహస్యంగా ఉంచాలని, ప్రైవేటు వ్యక్తులకు, కంపెనీలకు చేతుల్లోకి వెళ్లి దర్వినియోగం అవుతోందని, వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భూములు ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, 24 లక్షల ఎకరాల భూముల వివరాలు ధరణిలో కనిపించడం లేదని, వెంటనే రాష్ట్ర ప్రభుత ్వం రైతుల ధరణి సమస్యలను పరిష్కరించాలని వారు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే రైతు రుణమాఫీ చేయాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో టిఆర్ఎస్, బిజెపి వివాదాలు సృష్టిస్తున్నాయని వారు పేర్కొన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని, దాడులు ప్రతిదాడులతో గందరగోళం సృష్టిస్తున్నారని తెలిపారు. పెట్టుబడులను గుజరాత్‌కు తరలించేందుకుపోయేందుకు మోదీ కుట్ర చేస్తున్నారని, ఇది తెలంగాణకు తీరని నష్టం చేకూరుతుందని, పంతాలు, పట్టింపులతో కేసిఆర్, మోదీ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని, రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలంటే అది కాంగ్రేస్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్, ఎమ్మెల్యేల కొనుగోళ్ల అంశంతో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వరి ౨ంగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడు వీరేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మైసా ప్రభాకర్, బీసీ సెల్ అధ్యక్షులు బుసా సాంబయ్య, సర్పంచులు తుమ్మేటి రాజిరెడ్డి, మాడ ప్రకాష్, నగవత్ సుమన్, సేడ సారంగం, కిసాన్ కాంగ్రేస్ జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి రవి, బ్లాక్ కాంగ్రేస్ ఉపాధ్యక్షులు దొంతరవేన కుమార్, యూత్ జిల్లా అధికార ప్రతినిధి మర్రం సుమన్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మూడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ మార్క జయశంకర్, రాజీర్, రాపర్తి రవీందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పెరుమాండ్ల రాజేందర్, సీనియర్ నాయకులు మిల్కూరి ఐలయ్య, బొడ్డు మొగిలి, కోడూరి రమేష్, బానోతు భద్రయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు గండ్రకోట మధూకర్, నక్క సదయ్య, గ్రామ కమిటి అధ్యక్షులు కొండ తిరుపతి, చెన్నోజు శ్రీనివాస్, బోయిని సుధాకర్, కట్ల రాజు, బొచ్చు అశోక్, సరసాని రవీందర్ రెడ్డి, మూడెడ్ల రాజేందర్, ధర్మసోత్ గోవింద్ నాయక్, అంగజాల వెంకటస్వామి, మండల ఓంకార్, బొడ్డు రామన్న, చిర్రంశెట్టి సాగర్, జనగాం నాగరాజు, వార్డు సభ్యులు ధర్మసోతు బాలు నాయక్, కాంతాల రాజిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, నాయకులు నక్క శంకర్, మునిగాల శ్రీను, దూలం సంపత్, కారం సతీష్, అన్న రవి, సిరంగి నరసయ్య, తోట సాంబయ్య, జాడి సడవాలి, ఇన్నిగల రాజు, అజ్మీర రమేష్, మడికొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రేస్‌లో చేరిక

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన సీతక్క

ములుగు, నవంబర్ 24, ప్రభాతవార్త :

ములుగు ఎమ్మెల్యే కా ్యంప్ కార్యాలయంలో కన్నాయిగూడెం మండలంలోని ముప్పనపల్లి, బోరుగూడెం గ్రామాల అధికార టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముప్పనపల్లి గ్రామ సర్పంచ్ చీదరి మౌనిక సుమన్, వార్డు సభ్యులు అక్కమ్మ, మూనయ్య, లక్ష్మి, ఎల్లక్కతో పాటు సుమారు 100 మంది కార్యకర్తలు చేరినట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించారు. కాంగ్రేస్ పార్టీలో చేరిన వారిని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ లో గడిచిన 9 ఏండ్లు కేసిఆర్ పాలనలో పేద ప్రజలకు ఒరిగింది ఏమి చేయలేదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండీ. అప్సర్ పాషా, జిల్లా నాయకులు జాడీ రాంబాబు, మండల యూత్ అధ్యక్షులు బోట నగేష్, సీతక్క యువసేన మండల అధ్యక్షులు సాంబశివ, మండల యూత్ నాయకులు దుర్గం ప్రభాకర్, మండల సీనియర్ నాయ కులు చిట్యాల అరుణ్ కుమార్, మండల యూత్ నాయకులు సునారికాని సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# చల్వాయి హైస్కూల్ విద్యార్థులకు రంగోత్సవ్ పతకాలు

ములుగు, నవంబర్ 24, ప్రభాతవార్త :

గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ముంబాయి కేంద్రంగా రంగోత్సవ్ జాతీయ స్థాయి పోటీలు నిర్వహించే రంగోత్సవ్ వరల్డ్ ఆర్ ్ట్స సంస్థాగత ఆగస్టు నెలలో నిర్వహించిన ఆల్ ఇండియా ఆన్‌లైన్ డ్రాయింగ్ పోటీలలో పాల్గొని బంగారు పతకాలు సాధించారు. ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర రావు, ఆధ్వర ్యంలో డ్రాయింగ్ టీచర్ కొత్త వెంకటేష్ మార్గదర్శకత్వంలో గణిత ఉపాధ్యాయుడు మొలుగూరి రమేష్, ఆంగ్ల ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్య సలహా మేరకు విద్యార్తులు వివిధ కేటగిరిల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. కలరింగ్ కేటగిరిలో ఏడవ తరగతి విద్యార్థిని దేవునూరి సాహితి, కూర్పు కేటగిరిలో ఎనిమిదవ విద్యార్థినీ బొమ్మన వినయ్ కుమార్ బంగారు పతకాలు సాధించారు. బంగారు పతకాలు, సర్టిఫికేట్లు, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్‌రావుకు, గణిత ఉపాధ్యాయులు మొలుగూరి రమేష్, అభినందన సత్కార పత్రాలు, డ్రాయింగ్ టీచర్ కొత్త వెంకటేష్‌కు, ఆంగ్ల ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్యలకు సంస ్థ పంపిన ప్రశంసా పత్రాలు ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉప్పుతల ప్రసాద్, బూత్కూరి శ్యాం సుందర్ రెడ్డి, అందె రమాదేవి, భూక్య సరిత, సుతారి మురళీధర్, ముదుంబ వెంకటరమణ మూర్తి, పూసం శ్రీదేవి, రాయబారపు దీప్తి పాల్గొన్నారు.



# దళితబంధు పేరుతో దందా చేస్తున్నారు

## మండల అధ్యక్షుడు గంపా రాంబాబు

వెంకటాపురం(నూగూరు),నవంబర్24,ప్రభాతవార్త:

మండల పరిధిలో మంది వ్యక్తులు దళితబంధు పేరుతో వసూళ్ళకు తెరలేపారు అని మేము చెప్పినవారికి వస్తుంది అంటూ మాయమాటలు



చెప్పి పేదవారిని నుండి డబ్బులు గుంజే ప్రయత్నం చేయడయంతోపాటు కోంతమంది వద్ద నగదును వసూళ్ళు చేశారు అని టిఆర్ఎస్ మండల అద్యక్షుడు గంపా రాంబాబు అరోపించారు.దీనికి సంబందించి స్దానిక ఆర్అం డ్‌బి అతిధి నివాసం అవరణలో గురువారం నాడు మండల టిఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు లబ్దిదారుల ఎంపిక గతంలో స్దానిక శాసనసభ సభ ్యులు కలెక్టర్ ఇన్‌చార్జీ మంత్రి ద్వారా జరిగేది కాని అందులోని లోపాలను గుర్తించి దాని జివోని వెనకకి తీసుకుంది అని దానికి సంబందించి హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపద్యంలో దీనిపై ప్రభుత్వం దళారుల దందా లేకుండా మండల స్దాయిలో మండల కమీటి ,జిల్లాస్దాయిలో జిల్లా కమీటి నియమించి గ్రామాన్ని యునిట్‌గా తీసుకోని అసలైన లబ్దిదారుల ఏంపిక అధికారుల ద్వారా శ్రీకారం చుడుతుంది అని కాని ఇలా నగదు వసూళ్ళు చేసే బ్రోకర్ల మాయ మాటలు నమ్మి అప్పులు చేసి వారి చేతుల్లో పెట్టి మోసపోవద్దు అని త్వరలోనే దీనికి సంబందించి నూతన ప్రణాళిక ప్రభుత్వం చేస్తుంది అన్నారు.ఇదే కాక సోంత స్దలల్లో డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు ఇచ్చే అలోచనలో ప్రభుత్వం ఉందని అన్నారు ఈకార్యక్రమంలో కార్యదర్శి పిలారిశెట్టి మురళి,సర్పంచ్‌లు చిడెం యామిలి ,పూనెం శ్రీదేవి.పూజారి ఆదిలక్ష్మి,అట్టం సత్యవతి,కుంజా గంగా,నాయకులు మద్దిపాటి ప్రసాద్,గాందెర్ల నాగేశ్వరావు,పెనుమచ్చ మాధూరి,బాలసాని మధు తధితరులు పాల్గోన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ఏటూర్‌నాగారం, నవంబర్ 24, ప్రభాతవార్త:

ఏటూర్‌నాగారం మండలంలోని శివాపూర్ గ్రామానికి చెందిన సిద్దబోయిన కొమ్మాలు తండ్రి వీరయ్య అనారోగ్యానికి గురై వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ములుగు జిల్లా జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ మరియు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత ప్రత్యేక చొరవతో రూ. 1 లక్ష మంజూరు చేయించారు. ఇట్టి చెక్కును గురువారం టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో బాధితునికి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, జాడి భోజారావు, రామకృష్ణ, శ్రీనివాస్, రాంబాబు, మహేష్, దేవేందర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నిధులున్నా నిర్మాణంలో నిర్లక్ష్యం!



### ఏడాదైనా ప్రారంభం కాని వైనం

**గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త**

దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వని చందంగా కొన్ని పనులు మనకు కనిపిస్తుంటాయి. ప్రజాప్రయోజనాల ధృష్ట్యా అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా నిర్మాణాల విశయంలో చోటు చేసుకుంటున్న నిర్లక్ష్యం పనుల లక్ష్యాన్ని దెబ్బతీస్తుంటాయి. ఎన్ని రోజులైనా జరగని పనులను కళ్లముందు చూస్తున్న జనం మాత్రం ఏమీ చేయలేని పరిస్థితిలో సర్దుకుపోతుంటారు. అటు అధికారులు, ఇటు కాంట్రాక్టర్లు ఎవరికి వారే ప్రదర్శిస్తున్న పట్టింపులేని ధోరణి పనుల జాప్యానికి దారి తీస్తున్నాయి. ఇదే పరిస్థితి మండలంలోని బొద్దుగొండ గ్రామపంచాయతి పరిధిలో నెలకొని ఉంది. బొద్దుగొండ శివారులోని మల్లన్నగూడెం గ్రామం వెళ్లే దారిలో శిథిలమై ఉన్న కల్వర్టు పునర్నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నెలలు గుడుస్తున్నా పనులు చేయాల్సిన వారు, చేయించాల్సిన వారు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారి తీస్తున్నది. మల్లన్నగూడెం గ్రామానికి చెందిన సొటకుంట చెరువు మత్తడి నీరు పోవడం కోసం చాలా కాలం క్రితం నిర్మించిన లోలెవల్ కాజ్‌వే దాదాపుగా శిథిలదశకు చేరింది. వర్షాకాలంతో పాటు చెరువు మత్తడి పోసినన్ని రోజులు ఈ కాజ్‌వేపై నుండి నీళ్లు పారుతూనే ఉంటాయి. అయితే మల్లన్నగూడెం వాసులకు ఇటు మండల కేంద్రానికి, అటు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి కావడం వల్ల శిథిలమై ఉన్న కాజ్‌వే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నది. కాజ్‌వే దుస్థితి గురించి గతంలో 'వార్త' ప త్రికలో కథనం ప్రచురితం కావడమే కాకుండా గ్రామస్తులు కూడా ఆర్జీలు పెట్టిన నేపథ్యంలో కాజ్‌వేను తొలిగించి కొత్తగా కల్వర్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. సుమారు రూ.18 లక్షల అంచనావ్యయంతో కల్వర్టు నిర్మాణం మంజూరైనట్లు సమాచారం. ఇందుకు టెండర్లు కూడా పిలవగా ఓ కాంట్రాక్టర్ ఈ పనిని దక్కించుకున్నాడు. ఇంత వరకు బాగానే ఉన్నా పనులు చేపట్టడంలో మాత్రం ప్రగతి లేదు. నిధులు మంజూరై దాదాపు యేడాది కాలం కావస్తున్నా పనులు మా త్రం ఇప్పటికీ ముట్టుకోలేదు. జిల్లా కలెక్టరే స్వయంగా పనులు ప్రారంభించాలని ఆదేశించి నెలలు గడుస్తున్నా ఆ దిశగా చర్యలు లేని పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా ఈ నిర్మాణంపై ధృష్టి సారించి పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.

**ఎవరు పట్టించుకోవడం లేదు: సర్పంచ్**

మల్లన్నగూడెం రహదారిపై శిథిలమైన కాజ్‌వే స్థానంలో కొత్త కల్వర్టు నిర్మాణం కొరకు ప్రభుత్వ నిధులు మంజూరైనప్పటికీ ఆ పనులు చేయించడంలో ఎవరు పట్టించుకోవడం లేదని బొద్దుగొండ గ్రామ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావు ఆరోపించారు. కల్వర్టు నిర్మాణం కొరకు రూ.18 లక్షలు మంజూరై సిద్దంగా ఉన్నాయని, పనులు చేయించడంలో ఇంజనీరింగ్ అధికారులు పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. సంబంధిత కాంట్రాక్టర్‌తో పనులు చేయించడంలో విఫలమవుతున్నారన్నారు. ఇప్పటికైనా వెంటనే పనులు ప్రారంభించి మల్లన్నగూడెం వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలిగించాలని కోరారు. ఇదిలా ఉండగా కల్వర్టు నిర్మాణ టెండర్ తీసుకున్న కాంట్రాక్టర్ వేరే పనుల్లో బిజీ ఉన్నట్లు చెపుతున్నాడని, అతడు ఇంతవరకు ప్రత్యక్షంగా తమకు కనిపించలేదని పిఆర్ ఎఇ యశ వ్ంత్ చెప్పడం కొసమెరుపు!

---

## బిజేపికి ఓటువేస్తే దేశాన్ని నాశనం చేసుకున్నట్లే : ఎమ్మెల్యే

### అభివృద్ది నాకు వదిలేసి,నాగెలుపును మీరు చూసుకొండి
### కాంగ్రేస్ పార్టీనుండి తెరాస పార్టీలో చేరికలు
### పాత,కొత్త అనే తేడా లేకుండా కలుపుకుపొండి

**నెల్లికుదురు,నపంబర్ 24,ప్రభాతవార్త**

బిజేపికి ఓటువేస్తే తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశాన్ని నాశనం చేసుకున్నట్లేనని,మీమీ గ్రామాలు,తండాల అభివృద్ది నాకు వదిలేసి,వచ్చే ఎన్నికల్లో మండలం నుండి 10వేల మేజారిటి ఓట్లతో పార్టీని,నన్ను ముందుకు నడిపించే బాద్యత ప్రతి తెరాస నాయకులు భుజాన వేసుకుని పనిచేయాలని,పాత,కొత్త అనే తేడా లేకుండా కలుపుకుపొవాలని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు.గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలంలోని కాచికల్ సర్పంచ్ గుగులోతు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గంజి విజయపాల్‌రెడ్డి,గంజి ప్రసాద్‌రెడ్డి,ఎంపిటీసి పెరుమాండ్ల సుమలతమురళి,దుర్గాభవాని తండ సర్పంచ్ గుగులోతు కైలశ్రీనివాస్ ముఖ్యులతోపాటు వందలాది మంది పార్టీలో చేరగా వారిని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలుగా అవుతున్నప్పటికి ఏప్రభుత్వాలు ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోలేదన్నారు.తెలంగాణ స్వరాష్ట్రం సాధించుకున్న తరువాత ముఖ్యమంత్రి కేసిఆర్ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ దేశంలో ఎక్కడలేని విదంగా అనేక సంక్షేమాలను అమలు చేస్తున్నారన్నారు.దేశానికి అన్నంపెట్టె రైతన్నలకోసం రైతు బంధు,రైతు బీమా,రుణమాఫీ,24గంటల నిరంతర నాణ్యమైన విద్యుత్,కాళేశ్వరం నీటితో కాలువల ద్వార నీటి సరఫరా చేస్తు తెలంగాణను పాడిపంటలతో తులతూగేలా చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందన్నారు.దళితులకోసం దళితబంధు, మత్స్యకారులకు ఉచిత చేపపిల్లల పంపిణీ,యాదవులకు గొర్రెల పంపిణీ, డబుల్‌బెడ్ రూంలు, కళ్యాణలక్ష్మి, షాదీముభారక్, వృద్దాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు వంటి అనేక ప్రత్యేక స్కీంలను అమలు చేస్తు తెలంగాణ ప్రజల హృదయాల్లో దేవుడిలా నిలిచిపోయారన్నారు.ప్రజలకోసం సంక్షేమాలు అమలు చేస్తు పాలనకొనసాగిస్తున్న కేసిఆర్‌కు ప్రజల కొండంత అండదండలు ఉండాలన్నారు. రాబోవు ఎన్నికల్లో తెరాస పార్టీని అఖండ మేజారీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు, జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,పిఏసిఎస్ చైర్మెన్లు గుండా వెంకన్న, కాసం లక్ష్మారెడ్డి, రైతు బంధు మండల కోఆర్డీనేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, మండల ఎంపిటీసి,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్, బీముడు, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి రహిమాన్, మాజీ ఎంపిపి గోగుల మల్లయ్య,మాజీ తెరాస మండల పార్టీ అధ్యక్షులు ఆకుల జగ్గయ్య,తెరాస మండల వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి దర్శనం బిక్షపతి, సర్పంచ్‌లు కొమ్ము అనీల్, ఉబ్బని అనీల్, నారాయణరెడ్డిలతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ఎంపిటీసిలు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



---

## సైన్స్ ఫెయిర్ 2022 సన్నాహక సమావేశం

### జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై



**మహబూబాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రంలో ఈ నెల 25, 26 తేదీలలో జరుగబోయే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ సన్నాహక సమావేశానికి స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించబడునని జిల్లా విద్యాశాఖాధికారి ఎండీ అబ్దుల్ హై అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో గురుకుల కళాశాలలో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి 17 కమిటీలకు చెందిన కన్వీనర్లు, సభ్యులు సుమారు 90 మంది హాజరైనారు. అనంతరం ప్రతి కమిటీ సైన్స్ ఫెయిర్‌లో నిర్వహించాల్సిన విధుల గురించి జిల్లా సైన్స్ అధికారి బి. అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా అనంతరం ప్రత్యక్షంగా నిర్వహించబడుతున్న సైన్స్ ప్రదర్శనలో అందరూ పాల్గొని జిల్లాలోని 16 మండలాల నుండి విచ్చేస్తున్న విద్యార్థులకు ఏవిధమైన అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ వైజ్ఞానిక ప్రదర్శన తిలకించుటకు 25వ తారీఖున మహబూబాబాద్ డివిజన్ నుండి 8, 9, 10 తరగతుల విద్యార్థులు, 26వ తారీఖున తొర్రూరు డివిజన్ నుండి విద్యార్థులను సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో జరిగే సైన్స్ ఫెయిర్‌కి తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ విత్తనాల సుధాకర్, ప్రెస్ పబ్లిసిటీ కన్వీనర్ సంక బద్రీ నారాయణ, ఉపాధ్యాయులు ఓం ప్రకాశ్, సురేష్, రవికుమార్, రవీందర్, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

---

## రైతుల బాధలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టావా

### రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు
### పోడు రైతులకు పట్టాలిచ్చే వరకు పోరాటం
### ఏకకాలంలో రైతుల పంట రుణమాఫీ చేయాలి
### కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి సీతక్క




**ములుగు, నవంబర్ 24, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ములుగు తహసీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ధరణి పోర్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. పోడు రైతులకు పట్టాలివ్వాలని, ఏకకాలంలో పంట రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. పోడు రైతులకు పట్టాలివ్వకుండా కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆమె అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజందర్ గౌడ్, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, ములుగు బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వరి కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, ములుగు పట్టణ అధ్యక్షులు వంగ రవియాదవ్, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

## వేసక్టమీ పక్షోత్సవాలు

### జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్



**మహబూబాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:**

జిల్లాలో వేసక్టమీ పక్షోత్సవాల సందర్భంగా జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి హరీష్ రాజ్ జిల్లా కార్యాలయంలో గురువారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పక్షోత్సవాలలో జిల్లాలో పురుషులకు నోస్కల్‌పెల్, కోత కుట్టులేని ఆపరేషన్ కోసం జిల్లా హాస్పిటల్‌లో ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని, స్త్రీలకు ట్యూబెక్టమీ ఆపరేషన్ చేసుకోవడం కన్నా, పురుషులకు వేసక్టమీ ఆపరేషన్ చేసుకోవడం సులువుగా ఉంటుందన్నారు. మగవారు ఆపరేషన్ చేయించుకున్న తర్వాత రెండు మూడు రోజులు విశ్రాంతి తీసుకున్నచో వారు సులువుగా వాళ్ల కార్యక్రమాలను చేసుకోవచ్చని, అదే స్త్రీలు ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించుకోవడం వలన వారు వారం రోజులు విశ్రాంతి తీసుకోవాల్సివస్తుందని, మొదటి సంతానానికి, రెండవ సంతానానికి రెండు నుండి మూడు సంవత్సరాలు ఉంటే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి అంబరీష, వైద్యులు ఉమాగౌరి, బిందుశ్రీ, సుధీర్ రెడ్డి, పివో కె. రాజు, డిప్యూటీ డీఈఎంవో రవీందర్ రావు, పురుషోత్తమ్, మంగమ్మ, డిపివో కొమురుద్దీన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

## ముల్కనూర్ గ్రామపంచాయితీ ఆకస్మిక తనికీ చేసిన డీపీఓ జగదీశ్వర్

**భీమదేవరపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త**

ముల్కనూర్ గ్రామపంచాయితీ కార్యాలయంను డీపీఓ జగదీశ్వర్ ఆకస్మిక తనిఖీ చేశారు. గురువారం వేలేరు మండల పరిధిలోని ఎర్రవెల్లి గ్రామపంచాయితీ ఆకస్మిక తనిఖీ చేసి అనంతరం మేజర్ గ్రామపంచాయితీ ముల్కనూర్‌లోని గ్రామపంచాయితీ కార్యాలయంలోరికార్డులను పరిశీలించి ఆకస్మిక తనఖి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై కాంగ్రెస్ నిరసన కార్యక్రమం



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతాంగ సమస్యల పరిష్కారానికై టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టి వరంగల్ మండల తహశీల్దార్ సత్యపాల్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఐఎన్‌టియు సి జిల్లా అధ్యక్షులు మార్క విజయ్ కుమార్ జన్ను సుధాకర్ జన్ను అరుణాకర్ మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ నిభందనలు తెచ్చి రైతాంగానికి అన్యాయం చేసిందని వందల ఏళ్లుగా చేసుకుంటున్న రైతుల పేర్లు లేకుండా వేరే పేర్లు నమోదయ్యాయని వారన్నారు. కాంగ్రెస్ హయాంలో ఎస్సీ ఎస్టీలకు సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇచ్చారని, తెలంగాణ ప్రభుత్వం వాటిని లాక్కుంటుందని ఆరోపించారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చి ఇప్పుడు రుణమాఫీ చేయకపోవడం కొత్తగా రుణాలు రావడం లేదన్నారు. రుణమాఫీ పూర్తిగా చేయాలని హక్కు పత్రం పునరుద్ధరించాలని ధరణి పోర్టల్‌ను ఎత్తివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్క విజయ్ కుమార్ జన్ను సుధాకర్ జన్ను అరుణాకర్ బోయిని అయిలయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్ జంగం ప్రభాకర్ హన్మకొండ ఏలియా జన్ను శ్రీను మోహన్ బండారి కుమార్ గొల్లపల్లి రాము జన్ను ఎల్లయ్య సింగారపు అజయ్ ఈ సుధాకర్ ఎం. నరేష్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంగి శెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిక్షనరీల పంపిణీ



ఎల్కతుర్తి, ప్రభాతవార్త

దామెర ప్రాథమిక పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డిక్షనరీల పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు, ట్రస్ట్ చైర్మన్ విజయలక్ష్మి గంగిశెట్టి జగదీశ్వర్ తదితరులు రూ. 5వేల విలువచేసే శంకర్ నారాయణ డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల మహాసభ కరపత్ర ఆవిష్కరణ



భీమదేవరపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

హైదరాబాద్‌లో జరిగే వికలాంగుల హక్కుల మహాసభ కరపత్రం ఎమ్మార్పిఎస్ నాయకులు ఆవిష్కరించారు. గురువారం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద కరపత్ర ఆవిష్కరణ అనంతరం హుస్నాబాద్ ఎమ్మార్పిఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ ఈ నెల 26న ఉస్మానియా యూనివర్సిటీలో వికలాంగుల హక్కుల కోసం జరిగే మహాసభకు మండల పరిధిలోని వికలాంగులు అందరూ హాజరుకావాలని మహాసభలు విజయవంతం చేయాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు సత్యం వికలాంగుల పోరాట సమితి ఉపాధ్యాక్షులు సిద్ధమల్ల శ్రీనివాస్ పరుశరాములు కనకయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ నిరసన పోరాటం



భీమదేవరపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన పోరాటం చేపట్టారు. గురువారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ఆదేశానుసారం తహశీల్దార్ కార్యాలయం ముందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊసకోయి ప్రకాష్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలైనా రైతు రుణమాఫీ ధరణి పోర్టల్ సమస్యలు పోడు భూముల సమస్యలపై పరిష్కారంచూపక తెలంగాణ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని నిరసన తెలిపిన డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు ముద్దుల సంపత్, బీసీ సెల్ అద్యక్షులు పొన్నాల మురళి మైనార్టీ అధ్యక్షులు మౌలానా కిసాన్ సెల్ అధ్యక్షులు ఓల్లాల రమేష్ కిసాన్ సెల్ మండల కార్యదర్శి ధర్మేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టెంపల్లి ఐలయ్య చీకట్ల రాజయ్య గనబోయినకొమురయ్య కొడకండ్ల సుదర్శన్ రెడ్డి డబ్బా శంకర్ శ్రీరామోజు సమ్మయ్య మొండయ్య చిటుకూరి రామచంద్రం, మాడుగుల గోపి ఆదర్ రవి గుట్ట ప్రభాకర్ చాడ రత్నాకర్ రెడ్డి పోచంపల్లి రాజిరెడ్డి పాత పెల్లి సంపత్ వలి సయ్యద్ భాషా బుచ్చి రెడ్డి గొల్లపల్లి రవి మాసాని శంకరయ్య మాడుగుల చింటూ చిదురాల స్వరూప సురేష్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సతీష్‌ను పరామర్శించిన దళిత నాయకులు



భీమదేవరపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ బాబుల మండల దళిత నాయకులు పరామర్శించారు. గురువారం హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో సతీష్ బాబుకు కాలు శస్త్ర చికిత్స జరిగినందున మండల దళిత నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు చెప్యాల ప్రకాష్ కండి సుధాకర్ సాతూరి చంద్రమౌళి పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి

సంగెం, నవంబర్ 24, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్‌ను రద్దు పరచాలని మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారంతో సంగెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులపై అనుసరిస్తున్న ధరణిపోర్టల్ రైతుల నల్ల చట్టాలను రద్దు అనేక అంశాలపై మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపీ రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ద్వారా రైతులు తమ భూమి హక్కుల కోసం పడరాని పాట్లు పడుతున్నారని వెంటనే ధరణి వ్యవస్థను రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఇందిరాగాంధీ సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వర్‌రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లంపల్లి దేవేందర్ రావు, పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి మండల నాయకులు చొల్లేటి మాధవరెడ్డి, జనగామ రమేష్ మెట్టుపల్లి రమేష్, ఎంపీటీసీ గూడ సంపత్ రెడ్డి, రజిత రాజు, పి సాంబయ్య శేఖర్, లక్ష్మణ్‌నాయక్, ఐలయ్య, ఎల్లయ్య సబత్యం అనీల్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## దళితుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

దశాబ్దకాలంగా సమాజంలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన దళిత కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో భాతర రాజ్యాంగ సృష్టికర్త బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టారని గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 13వ డివిజన్‌కు చెందిన సిలువేరు నగేష్, క్రాంతి దళిత బంధు లబ్ధిదారులకు ఈ పథకం ద్వారా మంజూరైనటువంటి రెండు కార్లను 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్‌కుమార్ జోషి ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మొట్టమొదటిగా ప్రయాణించి లబ్ధిదారునికి అందించడంతో పాటు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా తూర్పు ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా సమాజంలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన దళిత కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన దళిత కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో భారత రాజ్యాంగ సృష్టికర్త బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ దళిత బంధుపథకానికి శ్రీకారం చుట్టారని అందుచేతనే ఈ దళిత బంధుతో దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి

### కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట పోరుబాట మహా ధర్నా

ఐనవోలు, నవంబర్ 24, ప్రభాతవార్త

ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కారా ్యలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టబోయిన రాజు, కిసాన్ సెల్ అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో ధరణి, పోడు భూముల సమస్యలపై ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇంచార్జీ నమిండ్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ధరణి పోర్టల్ ద్వారా మండల వ్యాప్తంగా రైతుల భూ సమస్యలు పూర్తిస్థాయిలో పరిషా ్కరం కాకపోవడంతో పాటు అవకతవకలు జరిగి ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ధరణి వెబ్‌సైట్ పేరుతో భూ రికార్డుల నిర్వహిణ బాధ్యత విదేశి కంపెనీకి అప్ప జెప్పడం ఏంటని ప్రశ్నించారు. నిజాం కాలం నుండి రాష్ట్రం ఏర్పాడే వరకు భూమి రికార్డుల నిర్వహణ పూర్తిగా సీసీఎల్‌ఏ అధీనంతో ఉండేదని ఇప్పుడు కూడా పూర్వం విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రూపిరెడ్డి సాయిరెడ్డి, పోలేపల్లి బుచ్చిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, నందనం సొసైటీ డైరెక్టర్ మేటి చిరంజీవి, మండల యూత్ అధ్యక్షులు సమ్మెట మహేందర్, మహిళ అధ్యక్షులు ఇల్లందుల ఎలీషా, ఎస్సీ, బిసి సెల్ అధ్యక్షులు యాకర సాంబయ్య, బుర్ర కబీర్‌దాస్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, యూత్ కార్యదర్శి బొమ్మినేని రాకేష్, నియోజకవర్గ యూత్ ప్రధానకార్యదర్శి కొత్తూరి సునిల్, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు సమ్మెట రాజు, మండల ఉపాధ్యక్షులు కుమారస్వామి, నాయకులు బండి సంపత్, పైండ్ల సంపత్, గడ్డం సాయి, చిరంజీవిరెడ్డి, మల్లేశం, సారయ్య, సుమన్, భాస్కర్, రాజు, చిన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో స్కూల్‌బ్యాగ్స్ వితరణ

*జనగామ టౌన్, నవంబరు24 ప్రభాతవార్త :*
లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో గురువారం స్థానిక జడ్పీఎస్ఎస్ హెచ్ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన నీర్మాల స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు వందమందికి స్కూల్ బ్యాగ్స్,పాఠ్యపుస్తకాలు వితరణ చేశారు.



ఈ కార్యక్రమంలో మా డిస్ట్రిక్ట్ గవర్నర్ లైజన్ ఆఫీసర్ కృష్ణజీవన్ బజాజ్-రంజిత బజాజ్ పెళ్లి రోజు సందర్భంగా అందించినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ లయన్ కన్నపరుశరాములు హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా లయన్ అల్లాడి ప్రభాక్‌రావు, జిల్లా కోశాధికారి లయన్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, రీజియన్ చైర్మన్ హాజం్యయ్యా రు. అనంతరం కృష్ణజీవన్ బజాజ్ మాట్లాడుతూ నీర్మాల స్కూల్‌ను మా లయన్స్‌క్లబ్ ఆప్ జనగామ వారు దత్తత తీసుకోవడం జరిగిందని, అలాగే ఇక్కడ ఎలాంటి అవాసరాలు ఉన్నా తమకు తెలియచేయాలని కోరుతూ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఈరోజు వందమందికి స్కూల్‌బ్యాగ్స్, నోట్‌బుక్స్ అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌సీ యెడమ సంజీవరెడ్డి, జీఈటి సమన్వయకర్త ఎన్.సుధాకర్‌రెడ్డి, మార్కెటింగ్ సమన్వయకర్త చంద్రశేఖర్ ఆర్య, లయన్స్‌క్లబ్ ఆఫ్‌జనగామ అధ్యక్షుడు కూతటి ఉప్పలయ్య, డైమండ్స్ అధ్యక్షుడు గందే వేణు, కోశాధికారి సముద్రాల సందీప్, కార్యదర్శి బిజ్జాల నవీన్, రీజియన్ కార్యదర్శి యెడమ మోహన్‌రెడినడ, డీసీ గట్టుశ్రీనివాస్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలలో ఎన్నికలబడి కార్యక్రమం నిర్వహించాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు24 ప్రభాతవార్త :*
డివిజన్‌కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ బూత్‌లెవల్ ఆఫీసర్లతో గురువారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా 18సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరిపేరు ఫారం 6ద్వారా నమోదు చేయించాలని తెలిపారు. ఫారం 8లో గతంలో వేరే నియోజకవర్గం నుంచి వచ్చి ఇక్కడ ఓటు కావాలనుకునే ఫారం 8ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫారం 7 చనిపోయిన వారిపేర్లు, గ్రామం నుంచి వివాహ తదితర కారణాలతో వెళ్లిపోయిన ఓటర్ల తొలగింపుల జాబితా పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల బడిమీద పాఠశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని, ఎలక్ట్రోరల్ మీద కాలేజీలలో అవగాహన కార్యక్రమాలు ఏరఅ్పటు చేయాలన్నారు. ఈనెల 26,27, డిసెంబరు 3, 4తేదీలలో ప్రతీ గ్రామం నందు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాలు నిర్వహించడంపై అధికారుల సందర్శన ఉంటుందని తహసీల్దార్ తెలియచేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు అర్జున్, రవీందర్, వీఆర్ఏలు పాలెపు శ్రీనివాస్, ఎలిశాల రాము, యాదేశ్, అభి, రాజు, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మీ, సునీత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లావ్యాప్తంగా రైతులసమస్యలపై కాంగ్రెస్‌నాయకుల నిరసన

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*
జనగామ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొన్నె మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జనగామ తహసీల్దార్ రవీందర్‌కు గురువారం వినతిపత్రం అందచేశారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మసంతోష్‌రెడ్డి, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, పట్టణ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు లొక్కుంట్ల ప్రవీణ్, ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మాట్లాడుతూ ధరణి రద్దుచేసి పాతపద్ధతిని తీసుక రావాలని, నిషేధిత జాబితాలో పొరపాటుగా నమోదైన భూముల సమస్యలు పరిష్కరించాలని, అటవీహక్కుల చట్టాన్ని అమలుచేసి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, అస్సైన్డ్‌భూములకు అర్హులకు పట్టాలు ఇవ్వాలని, కౌలు రైతులకు చట్టాన్ని అమలుచేసి కౌలురైతులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో వంగాల మల్లారెడ్డి, కర్రె రాజ శేఖర్, కట్టకృష్ణ, బడికె కృష్ణస్వామి, రంగురవి, కామునిశ్రీనివాస్, మజీద్, కామునిజయ తదితరులు పాల్గొన్నారు.

**-స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**
రైతులసమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ స్టేషన్‌ఘన్‌పూర్ మండల అధ్యక్షులు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్‌నాయకులు నిరసన తెలిపి అనంతరం తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలోటీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, మండల నాయకులు సింగపురం వెంకటయ్య, నక్క పాపయ్య, గోవిందురాజయ్య, చేపూరి ప్రభాకర్, నునావత్ సుమన్‌నాయక్ పాల్గొన్నారు.

**-జఫర్‌గడ్‌లో..:**
రైతుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ చైర్మన్ అన్నబోయిన బిక్షపతి హాజరుకాగా, మాజీ జడ్పీటీసీ సదయ్యగౌడ్, మాజీ మండల అధ్యక్షులు చిట్టిమల్లి కృష్ణ మూర్తి, జఫర్‌గడ్ సర్పంచ్ బల్లెపు నర్సింగ్, ఉపసర్పంచ్ నంచర్ల లతా యాదగిరి, కలకోట అనిల్, సందీప్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**-రఘునాథపల్లిలో..:**
రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మీ మాట్లాడారు. కార్యక్రమంలో మేకల నరేందర్, గాదెరమేష్, ఎంపీటీసీ పేర్ని ఉషారవి, మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, ఎంపీటీసీ రచ్చసోమనాథం, కృష్ణ, భాస్కర్, ఇబ్రహీంపాషా, రామ్మూర్తి, వెంకట్‌నాయక్, మధుసూదన్‌రెడ్డి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**-బచ్చన్నపేటలో..:**
మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు గురువారం బచ్చన్నపేట నాయబ్ తహసీల్దార్‌కు రైతుల సమస్యలపై లిఖితపూర్వకంగా వినతిపత్రం అందచేశారు. ఈ కారయక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నిడిగొండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి మాట్లాడారు. కార్యక్రమంలోదేవరకొండ రమేష్, దాచెపల్లినర్సింహులు, నీలమల్లేశ్, బొమ్మెనరాజయ్య, వలబోజు భాస్కరాచారి, నారాయణరెడినడ, జంగిటి నరేష్, నజీర్, యాదగిరి పాల్గొన్నారు.



## సదాశివపేటలో మహిళ మృతదేహం వెలికితీత

*బచ్చన్నపేట, నవంబరు24 ప్రభాతవార్త :*
కూతురిని గాయపరిచి చంపారని పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయమై గురువారం 35రోజుల తరువాత రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో మృతదేహాన్ని వెలికితీసి శవపంచనామా చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ వినయలత, సీఐ నాగబాబు మాట్లాడుతూ మండలంలోని సదాశివపేట గ్రామంలో సుభద్ర అనే మహిళ వ్యవసాయ బావివద్ద గత 35రోజుల క్రితం మృతిచెందడం జరిగిందన్నారు. మృతిపట్ల గత నాలుగు రోజులక్రితం మృతురాలి తల్లి చంద్రమ్మ పోలీసు ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారని, ఫిర్యాదులో తమకూతురును గుర్తుతెలియని వ్యక్తులు గాయపరిచి చంపారని అనుమానాస్పదంగా ఉందని ఆలస్యంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్ ఆధ్వర్యంలో మృతదేహం వెలికితీసి శవపంచనామా చేయడం జరిగిందన్నారు. మృతురాలు ఏవిధగా చనిపోయిందనే విషయంను ఫోరెన్సిక్ ల్యాబ్ డాక్టర్లచే నిర్ధారణ చేశాక అట్టి నివేదికపై చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వ్యవసాయ బావివద్ద మృతురాలు సుభద్ర ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ఆస్పత్రికి తీసుకపోయిన వారి కుటుంబ సభ్యులను, జరిగిన సంఘటనపై చుట్టుపక్కల రైతులను, మహిళలను అడిగి వారి వాంగ్మూలాలను తీసుకున్నామన్నారు. ఆధారాలు స్పష్టమైతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు నవీన్‌కుమార్, అదనపు ఎస్ఐ సృజన్‌కుమార్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎఫ్‌ఆర్‌వోను హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- నల్లబ్యాడ్జీలతో ఫారెస్ట్ అధికారుల నిరసన**

**- పలుడిమాండ్లతో కలెక్టర్‌కు వినతి**

*జనగామ టౌన్, నవంబరు24 ప్రభాతవార్త :*
ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాస్‌రావు హత్యను నిరసిస్తూ హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలని జనగామ జిల్లా ఎఫ్‌ఆర్‌వో బి.కొండల్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి గురువారం నిరసన తెలిపారు. నిరసన అనంతరం వారు తమడిమాండ్లను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యను కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాస్‌రావును హత్యచేసిన నేరస్తులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టుద్వారా త్వరగా విచారణ జరిపి ఉరిశిక్షపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే శ్రీనివాస్‌రావు కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఐదుకోట్ల ఎక్స్‌గ్రేషియా, కుటుంబ సభ్యులకు ఖమ్మంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని, వీరి కుటుంబ సభ్యులలో ఒకరికి గెజిటెడ్ హోదాతో ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా సమస్యాత్మక ప్రాంతాల్లో ఫారెస్ట్ వారికి ఆయుధాలు అందించాలని, క్షేత్రస్థాయిలో అటవీశాఖ ఉద్యోగులకు భద్రత కల్పించేవరకు పోడు సర్వే తాత్కాలికంగా నిలుపుదల చేయాలని, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఖాళీలను భర్తీ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అటవీశాఖ ఉద్యోగులపై ఉద్దేశపూర్వకంగా పెట్టిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులనుంచి రక్షణ కల్పించాలని మొదలగు సమస్యలపై వినతిపత్రం ద్వారా వారు డిమాండ్‌చేశారు.



## జనగామ పోలీస్‌స్టేషన్‌లో తనిఖీ చేసిన ఏసీపీ

*జనగామ టౌన్, నవంబరు24 ప్రభాతవార్త :*
జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ కొత్త దేవేందర్‌రెడ్డి వార్షిక తనిఖీలో భాగంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని సోషల్‌వెల్ఫేర్ స్కూల్‌లో స్టాఫ్ పరేడ్ అండ్ పోలీస్ స్టేషన్‌లో స్టాఫ్ కిట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. అందులో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని ఏసీపీ క్యాష్ రివార్డ్‌తో అభినందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ ఎలబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎస్ఐలు పాల్గొన్నారు.



# రైతు సమస్యలను వెంటనే పరిష్కరింపజేయాలి

**-ఎంపిపి సమ్మయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి**

**-తహశీల్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ శ్రేణుల ధర్నా**

**-సమస్యల పరిష్కారం కోసం తాసీల్దార్‌కు వినతి సమర్పణ**



*కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త*

టిపిసిసి పిలుపు మేరకు, ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ శ్రేణులు గురువారం ధర్నా నిర్వహించారు. రైతు సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఎంపిపి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం ఇప్పటికైనా దిగి రావాలని లేని పక్షంలో 30న నియోజకవర్గ కేంద్రాలలో ధర్నా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి ధర్నాకు బాధిత రైతులు, కాంగ్రెస్ పార్టీకి చెందని అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. అయినను కూడా ప్రభుత్వం దిగి రాకుంటే వచ్చే నెల 5న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పేద వారికి, భూమిలేని వారికి, ఎసీన, ఎస్టీలకు భూములను మంజూరు చేసి పంట రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. పంట నష్టపోయిన రైతుకు కాంగ్రెస్ హయంలో ఇన్‌పుట్ సబ్సిడీ కింద పట్ట నష్ట పరిహారం అందివ్వడం జరిగిందని తెలిపారు. అక్కరకు రానీ అన్నారం ప్రాజెక్టు కట్టడం మూలంగా బ్యాక్ వాటర్‌తో గుండ్రాత్‌పల్లి, దామెరకుంట సంబంధిత గ్రామాల ప్రజలు, రైతులు అనేక విధాలుగా ఏండ్ల తరబడి నష్టపోతున్నా కానీ ప్రభుత్వం సోయికి రాకపోవడం శోచనీయమన్నారు. అసైన్డ్ భూములకు వెంటనే పట్టాలను కల్పించాలని నినాదించారు. ధరణిని రద్దు చేసి పాత విధానాన్ని వెంటనే పునరుద్దరించాలని నిరసించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి రైతాంగం యొక్క సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిని తహశీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావుకు సమర్పించారు. ఈనిరసన కార్యక్రమంలో వారితో పాటు ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, వేమునూరి రమేష్ రెడ్డి, అజ్మీర రఘురాం నాయక్, మాజీ జెడ్పీటీసీ ఆంగోతు సుగుణ, నాయకులు గద్దె సమ్మిరెడ్డి, చీమల వెంకటస్వామి, చీర్ల తిరుపతి రెడ్డి, కొట్టె శ్రీహరి, కొసరి భాస్కర్, గద్దల రమేష్, కడారి విక్రమ్, మేడిపల్లి కిరణ్, ఒంసింగ్, కొమురయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ రాజ్ రోడ్ల పునరుద్ధరణఖు ప్రతిపాదనలు

**-ఎంపిపి బి.రాణిబాయి-రామారావు**

*మహదేవపూర్, నవంబర్ 24, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలంలోని మూడు పంచాయతీ రాజ్ రోడ్లను పునరుద్ధరించేందుకు రూ.10.80కోట్ల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో గత కొంత కాలంగా పంచాయతీరాజ్ రోడ్ల పునరుద్ధరణ చేపట్టకపోవడంతో అటవీ గ్రామాల ప్రజలు, ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా దృష్టికి తీసుకు వెళ్లగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపమని ఆదేశాలు ఇచ్చారని ఎంపిపి పేర్కొన్నారు. మండలంలోని మద్దులపల్లి క్రాస్ నుంచి పలుగుల వరకు రూ.8.75కోట్లు, ఆర్అండ్‌బి రోడ్డు నుంచి బెంగుళూరు గ్రామం వరకు రూ.45లక్షలు, అంబట్‌పల్లి నుంచి కిష్టారావుపేట వరకు రూ.1.60కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంపిపి రాణిబాయి-రామారావు తెలిపారు. మారుమూల అటవీ మండలమైన మహదేవపూర్ రోడ్ల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీ ఇచ్చారని ఎంపిపి తెలిపారు.

# రైతు సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

**-తాసీల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నిరసన, వినతి అందజేత**



*మహాముత్తారం, నవంబర్ 24, ప్రభాతవార్త*

టిపిసిసి పిలుపు మేరకు ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు రైతు సమస్యలపై మహాముత్తారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడువలి ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ శ్రేణులు నిరసన తెలిపి తాసీల్దార్ పాలకుర్తి మాధవికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి మాట్లాడుతూ రైతులపట్ల తెరాస ప్రభుత్వం విధానాలను తీవ్రంగా ఖండించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ ఎల్.శారద, ఎంపిపి రత్నం సుభద్ర-సడువలి, టిపిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, గ్రామ కమిటీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రాజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి జక్కు పరామర్శ



*మహాముత్తారం, నవంబర్ 24, ప్రభాతవార్త*

మహాముత్తారం మండలంలోని మాదారం గ్రామంలో ఇటీవలె మృతి చెందిన పంతకాని దుర్గయ్య కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్ స్థానిక నాయకులతో కలిసి గురువారం పరామర్శించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. అండగా ఉంటామని అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఈపరామర్శలో వారితో పాటు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు క్వ్వచర్ల రాజు, సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకటయ్య, జీలపల్లి సర్పంచ్ సత్యనారాయణ, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పంతకాని లక్ష్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి జంగు, నాయకులు తదితరులు ఉన్నారు.

## కాటారం వార్త

# టిఆర్ఎస్ మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

**-అధ్యక్షురాలుగా సోయం పద్మ**

*కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని గుమ్మళ్లపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు డా.అలుబాక సుజాత ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ఆదేశాల మేరకు గుమ్మళ్లపల్లి టిఆర్ఎస్ గ్రామ మహిళ కమిటీని ఎన్నుకున్నట్లు గురువారం ప్రకటించారు. మహిళ గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా సోయం పద్మ, ఉపాధ్యక్షురాళ్లుగా తోకల రమ, నగరం కవిత, ప్రధాన కార్యదర్శిగా కోలుగురి సరిత, సంయుక్త కార్యదర్శిగా మెలుగూరి లక్ష్మీ, కోశాధికారిగా శ్రీరాముల రజిని, ప్రచార కార్యదర్శిగా కోలుగురి స్వప్న, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో సురక్షిత ప్రయాణం చేయండి

**-వరంగల్ డిప్యూటీ ఆర్ఎం కృపాకర్ రెడ్డి**

*కాటారం, నవంబర్ 24, ప్రభాతవార్త*

ఆర్టీసీ బస్సుల్లోనే ప్రజలు సురక్షిత ప్రయాణం చేయాలని వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ బి.కృపాకర్ రెడ్డి అన్నారు. ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈసందర్భంగా వరంగల్ డిప్యూటీ ఆర్ఎం కృపాకర్ రెడ్డి మాట్లాడారు. ఆర్టీసీ ప్రజా రవాణాలో 90సంవత్సరాల నుండి విశిష్ట సేవలందిస్తుందని తెలిపారు. కాటారం నుండి పోలారం రూట్‌లో నడిచే బస్‌కు కిలో మీటర్‌కు రూ.50 ఖర్చు వస్తుందని, ఆర్టీసీకి కిలో మీటర్‌కు కేవలం రూ.30 ఆదాయం మాత్రమే వస్తుందని అయినను కూడా ప్రజల సౌకర్యార్థం బస్సును నడిపించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ప్రయివేటు వాహనాలు ఎక్కకుండా, టియస్ ఆర్టీసీ బస్సుల్లోనే ఎక్కి సురక్షిత ప్రయాణం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ అందించే దివ్యాంగుల బస్‌పాస్‌లు, విద్యార్థుల బస్‌పాస్‌ల గూర్చి వివరించారు. ఎలాంటి అడ్వాన్సు లేకుండా అతి తక్కువ ధరకు వివాహ శుభకార్యాల కొరకు బస్సులపు బుక్ చేసుకోవచ్చన్నారు. టియస్ ఆర్టీసి భూపాల పల్లి ఇంచార్జ్ డిపో మేనేజర్ బివికె మూర్తి, డిపో సిఆర్‌సి చంద్రవ రెళి, సర్పంచ్ సుమలత-రాజబాబు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*మల్హర్‌రావు, నవంబర్ 24, ప్రభాతవార్త*

తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని దుబ్బపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు ప్రారంభించారు. ప్రభుత్వ కేంద్రాల్లో రైతులకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. పిఏసిఎస్ డైరెక్టర్లు పొట్ల రాజమ్మ, రైతు సమన్వయ మండల అధ్యక్షులు గోనె శ్రీనివాస్, రైతులు, పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# చెంచుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి

**-వృద్ధులకు, మహిళలకు**

**దుప్పట్లు చీరల పంపిణీ**

*రేగొండ, నవంబర్ 24, ప్రభాతవార్త*

చెంచుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. గురువారం చెంచుపల్లిలో వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చెంచులు వినియోగించుకోవాలని కోరారు. ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. చెంచుపల్లిలో సిసి రోడ్డు నిర్మిస్తామని, స్మశాన వాటిక వరకు రోడ్డు నిర్మాణాన్ని చేపడుతానని అన్నారు. నర్సరీ వద్ద విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు విద్యుత్ అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. అనంతరం చెంచుపల్లిలో వాడవాడలా తిరుగుతూ చెంచులతో మాట్లాడారు. వారు ఎలా జీవిస్తున్నారు. ఏపని చేస్తున్నారు. వారి ఆర్థిక స్థితిగతులు ఏంటివి అని అడిగి తెలుసుకున్నారు. యువత జిఎంఆర్ ట్రస్ట్ ద్వారా ఇస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్కడే ఉన్న అంగన్‌వాడీ సెంటర్, ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు రాకపోవడంతో ఎంఈఓతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లల్ని పనికి తీసుకు వెళ్లకుండా మంచిగా చదివించాలని గ్రామంలో 5వ తరగతి చదివిన ప్రతి విద్యార్థిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలకు పంపించే బాధ్యత మాదేనన్నారు.



**-సార్ డిగ్రీ చదువుకున్న ఉద్యోగం కల్పించండి..**
**-ఇండ్ల రమ్యకృష్ణ**

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చెంచుపల్లిలో పర్యటిస్తుండగా ఇండ్ల రమ్యకృష్ణ అనే బాలిక సార్ నేను డిగ్రీ చదువుకున్న ఉద్యోగం ఇప్పించండి అంటూ అభ్యర్థించింది. దీంతో స్పందించిన గండ్ర దంపతులు రమ్యకృష్ణతో మాట్లాడి చదువు వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత చదువులు చదువుకోవాలని ఆదేశించారు. రేగొండ మండలకేంద్రంలో ఉన్న పామ్ ఆయిల్ మొక్కలు పెంచుతున్న నర్సరీలో ఉద్యోగం ఇప్పిస్తామని గండ్ర దంపతులు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లస్మక్క, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, సాయిని ముత్యం, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, ఎంపిటీసీలు కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, మైస సుమలత-భిక్షపతి, ఐలి శ్రీధర్ గౌడ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు దాసరి నారాయణ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు బండి కిరణ్, శ్రీనివాస్, జూపాక నీలాంబరం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ నిరుపేదలకు వరం

**-జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి**

*చిట్యాల, నవంబర్ 24, ప్రభాతవార్త*



కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ నిరుపేదలకు వరమని ఎంపిపి దావు వినోద- వీరారెడ్డి, టేకుమట్ల జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి అన్నారు. మండలంలోని గిద్దముత్తారం, కాల్వపల్లి, అందుకుతండా, వెంచరామి గ్రామాలలోని లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ గణపతి, సర్పంచ్‌లు పులి సునీత అంజిరెడ్డి, పోషాలు, భాస్కర్, మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు, ఎంపిటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## కోటగుళ్లులో నర్సంపేట ఏసిపి కుటుంబ సభ్యుల పూజలు

*గణపురం, నవంబర్ 24, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో గురువారం నర్సంపేట ఏసిపి అవిరేనేని సంపత్ రావు సతీమణి అవిరేనేని విజయతో పాటు అతని కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏసిపి కుటుంబ సభ్యులను అర్చకులు నరేష్ సాధారణంగా ఆహ్వానించి స్వామి వారికి అర్చన నిర్వహించిన అనంతరం ఏసిపి సతీమణీ విజయ భవాని మాతకు పట్టు వస్త్రాలు గాజులు సమర్పించారు. ఈసందర్భంగా అర్చకులు నరేష్ వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపిపి వినోద

*చిట్యాల, నవంబర్ 24, ప్రభాతవార్త*

మండలంలోని అందుకుతండా ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిపి దావు వినోద గురువారం తనిఖీ చేశారు. పాఠశాలల్లోని సమస్యలను అడిగి తెలుసుకొని, రికార్డులను పరిశీలించారు. వారి వెంట సర్పంచ్ సిద్దంకి భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కేటికే 5వ గనిలో ఏఐటియుసి కార్యక్రమం

*భూపాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భూపాలపల్లి ఏరియాలోని ఏఐటియుసి ఆద్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గనిలో కార్మికులు ఎదుర్కోంటున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన కార్యక్రమంను చేపట్టి వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ బ్రాంచీ కార్యదర్శి ఎం రమేష్ మాట్లాడుతూ భూగర్భ గనులలో గాలి, నీరు కొరత అధికంగా ఉందని, ఎస్‌డిఎల్ యంత్రాలకు చెందిన పరికరాలను సరఫరా చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంచందర్, తిరుపతి, రాయమల్లు, కే తిరుపతిరెడ్డి, చంద్రయ్య, రాంబాబు, సతీష్, ప్రేమ్‌కుమార్, రాజేందర్, సమ్మిరెడ్డి, వీరన్న, సత్తి తదితరులు పాల్గొన్నారు.



## బినామీలను పట్టుకొని రాజకీయం చేస్తున్న షర్మీల

*భూపాలపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త*



బినామీలను పెట్టుకొని రాజకీయం చేసే నీకు భూపాలపల్లి ఎంఎల్ఎను విమర్శించే హక్కు లేదని టిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ అన్నారు. గురువారం పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంకు ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కొండల్‌రావు మీ బినామీ కాదా అని, చిట్యాల మండలం శాంతినగర్‌లో గల 200 ఎకరాలు మీకు సంబందించినది కాదా అని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు ప్యాక్టరీ పెట్టి దోచుకోవాలని చూస్తున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. కుటుంబ పాలన చేస్తున్నది ఎంఎల్‌ఎ కుటుంబం ఎంత మాత్రం కాదని, సింగరేణి కార్మికుల కుటుంబాల కోసం నిరంతరం పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. జీఎంఆర్ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో అనేక సేవా సామాజిక కార్యక్రమాలను చేపడుతున్న గండ్ర కుటుంబంపై ఆరోపణలు చేయటం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ధరణి వ్యవస్థను రద్దు చేయాలని కాంగ్రెస్ ధర్నా

*చిట్యాల, నవంబర్ 24, ప్రభాతవార్త*

రైతులకు ఇబ్బందికర సమస్యలు సృష్టిస్తున్న ధరణి వ్యవస్థను రద్దు చేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాణ రావు డిమాండ్ చేశారు. ఈమేరకు తాసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలో అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి పోడు భూములకు పట్టాలివ్వాలని అన్నారు. ఎన్నికలకు ముందు సిఎం కేసార్ ఇచ్చిన రుణమాఫీ హామీని వెంటనే అమలు చేసి, రైతులందరికీ రైతుబంధు పథకాన్ని వర్తింపజేయాలని తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహవీల్దార్ శ్రీనివాస్‌కు అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, సర్పంచ్ ముకిరాల మధు వంశీ కృష్ణ, ఎంపిటీసీ అనిల్, నాయకులు సారయ్య, మూల శంకర్ గౌడ్, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, బోట్ల రవి, బుర్ర శ్రీనివాస్, కుమార్, మోహన్ రావు, రవీందర్, సర్వ శరత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ధరిణి వ్యవస్థను రద్దు చేయాలి

**-అటవీహక్కుల చట్టాన్ని అమలు చేసి పోడు భూములకు పట్టాలివ్వాలి**

**-భూపాలపల్లి నియోజకరవ్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు**

**-ప్రజా సమస్యలపై గణపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన**

*గణపురం, నవంబర్ 24, ప్రభాతవార్త*



రాష్ట్రంలో ధరిణీ వ్యవస్థను రద్దు చేసి, నిషేధిత జాబితాలో తప్పుగా నమోదైన భూముల సమస్యను పరిష్కరించాలని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు మండల పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో వెళ్లి నిరసన తెలిపారు. అనంతరం గండ్ర మాట్లాడుతూ..తెలంగాణలో అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి, పోడు భూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో భూసమస్యలను పరిష్కరించడానికి తీసుకు వచ్చిన ధరణీ పోర్టల్‌లో లోపాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని అన్నారు. ప్రభుత్వం భావిస్తున్నట్లు భూసమస్యలకు పరిష్కారం దక్కకపోగా, కొత్త సమస్యలు వస్తున్నాయని ఈసందర్భంగా గుర్తు చేశారు. అంతేగాకుండా గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ఆరోపించారు. అ9నంతరం వివిధ డిమాండ్లతో కూడిన వవినతి పత్రాన్ని తాసీల్దార్‌కు అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, కో-ఆప్షన్ సభ్యుడు ఏండి చోటేమియా, మాజీ జెడ్పీటీసీ ముత్యాలు రాజయ్య, సుంకరి సుధాకర్ రెడ్డి, వెంపటి భువన సుందర్, బుద్ధారం సర్పంచ్ ఆగమరావు, ఒద్దుల అశోక్ రెడ్డి, దూడపాక దుర్గయ్య, ఒరుగంటి కృష్ణ, పోశాల మహేష్, జోడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు కష్టాలు

## - కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రెండో సారి ఏర్పడి ఎనిమిదిన్నర సంవత్సరాలైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ తెలిపారు. రాష్ట్ర పిసిసి పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ముందు టీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు కష్టాలు పడుతున్నారని అందుకు నిరసనగా ఆందోళన చేపట్టి అధికారులకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో టీఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం మాయమాటలతో పరిపాలన కొనసాగిస్తున్నారని, రాష్ట్రంలో పోడు భూముల సమస్య, ధరణి, ఇతర అనేక సమస్యలను పరిష్కారం చేయకుండా రెండు పార్టీలు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, రానున్న రోజుల్లో రైతులకు మంచి రోజులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నునావత్ రాధ, ఓబిసి జిల్లా అధ్యక్షులు మేకల వీరన్న, మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి పద్మజా వెంకటేశ్వర్లు, రెడ్యాల సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, డా॥ భూక్యా మురళీ నాయక్, పట్టణాధ్యక్షులు పోతురాజు రాజు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్ నాయక్, మండలాధ్యక్షులు రాంరెడ్డి, చలమల్ల నారాయణ, ఎండీ అరుణ్, సత్యమనోరమ, జనార్ధన్, ప్రసాద్, వీరభద్రం, గాడిపల్లి వెంకన్న, లక్ష్మి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.



# అటవీశాఖాధికారులకు రక్షణ ఆయుధాల లైసెన్సు ఇవ్వాలి

*మహబూబాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:*

క్షేత్రస్థాయిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి అటవీ శాఖ స్టేషన్లను ఏర్పాటుచేసే దిశగా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, అటవీ శాఖాధికారులు అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఇటీవల పోడు భూముల రక్షణలో హత్యకు గురైన శ్రీనివాస్ మృతికి నిరసనగా జిల్లా కేంద్రంలోని అధికారులు, సిబ్బంది ర్యాలీని నిర్వహించి జిల్లా కలెక్టర్ కె. శశాంకకు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సమస్యాత్మక ప్రాంతాలలో ఎక్కువ కాలం విధులు నిర్వహిస్తున్న క్షేత్ర స్థాయిలో సిబ్బందికి ప్రాణహాని తలపెట్టే ప్రమాదం ఉంటుందని, అలాంటి వారిని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలన్నారు. స్మగ్లర్లు, పోడుదారుల నుండి ప్రాణహాని ఉన్న అటవీ అధికారులు ఆయుధాల లైసెన్సు మంజూరు చేయాలన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి వలస వచ్చి అడవులను, వన్య ప్రాణులను ధ్వంసం చేస్తూ అటవీ అధికారులపై దాడులకు పాల్పడుతున్నారని గుత్తికోయలను వెంటనే అడవుల నుండి, రాష్ట్రం నుండి పంపించాలని కోరారు. ఉద్దేశ్య పూర్వకంగా అటవీ అధికారులపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు సాంబు, సత్యం, బాలనాగు, రమేష్, వసంతరాణి, విక్రమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

*చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త:*

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసి బానోత్ పత్తి నాయక్, సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపి టీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే మండలంలోని పాపయ్యపేట గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, సర్పంచులు ఉప్పరి లక్ష్మి, బోడ సమ్మునాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు.

**.......... ధాన్యం కొంటాం రైతులు ధైర్యంగా ఉండాలి**

**.......... సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ**

పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది కావున రైతులు ధైర్యంగా ఉండాలని సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలో రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. రైతులు మధ్యదళారులను నమ్మి మోసపోకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. అదేవిధంగా జెడ్పీటీసి బానోత్ పత్తి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ రఫీ, సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జెడ్పీటీసీ రాంరెడ్డి, మండల కోఆప్షన్ గఫార్, డైరెక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతును మోసం చేయవద్దు

## - ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 24, ప్రభాతవార్త:*

నిరంతరం ఎండనక, వాననక కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడం కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే ఎలాంటి మోసం చేయకుండా అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డు గాంధీపురంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, సహకార సంఘం సొసైటీ బ్యాంకు చైర్మన్ నాయిని రంజిత్, సొసైటీ కమిటీ సభ్యులు బూర్ల ప్రభాకర్ గౌడ్, నాయకులు యాళ్ల మురళీధర్ రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షులు తేళ్ల శ్రీనివాస్, నర్సింగ్ వెంకన్న, కొండ్ర ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకోవాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 24, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో అర్హులైన నిరుద్యోగ యువత సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాల కోసం జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని, ఈ నెల 26న జిల్లా ఉపాధి కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియచేశారు. స్థానికంగానే ఉద్యోగావకాశాలు ఉండడం వలన అర్హులైనవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పూర్తి సమాచారంతో జిల్లా ఉపాధి కార్యాలయంలో అందచేయాలని, పూర్తి సమాచారం కోసం సెల్ నెం.91333 98806ని సంప్రదించాలన్నారు.



# రైతు సమస్యలపై గళమెత్తిన కాంగ్రెస్

*చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త:*

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పెండింగ్ ఉన్న డిమాండ్లను పరిష్కారానికై కాంగ్రెస్ శ్రేణులు గురువారం మరోసారి గళమెత్తారు. అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్యా గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్ధార్ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను నిరసిస్తూ నినాదాలు కొనసాగించారు. ధర్నా ద్వారా వాహనదారులు ఇబ్బందిపడ్డారు. అనంతరం విషయం తెలుసుకున్న ఎస్సై మహేందర్ అక్కడకు చేరుకొని ఆందోళన విరమింపచేశారు. ఈ సందర్భంగా తహశీల్ధారు బన్సీలాల్‌కు వినతిపత్రం అందచేశారు. మండలాధ్యక్షులు మాట్లాడుతూ ధరణి పోర్టల్ విధానాన్ని రద్దు చేసేంత వరకు కాంగ్రెస్ పోరాటం సాగిస్తుందన్నారు. అంతేకాక టీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన రైతు మాఫీ నేటికీ అమలు కావటం లేదన్నారు. భూ రికార్డులు ధరణి పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండు చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో మరింతగా ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సదయ్య, ఉపాధ్యక్షులు రమేష్ యాదవ్,పాల్గొన్నారు.



# ధరణి పోర్టల్ వ్యవస్థను రద్దుచేయాలి

*గార్ల, నవంబర్24 ప్రభాతవార్త:*

రైతులకు గుదిబండలా మారిన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిపోర్టల్ వ్యవస్థను పూర్తిగా రద్దుచేసి సాగుభూములకు హక్కు పత్రాలను అందించాలని మండల కాంగ్రేస్‌పార్టి అద్యక్షులు ధనియాకుల రామారావు డిమాండ్ చేశారు. టిపిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపులో భాగంగా నిర్లక్ష్యం వీడి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తు మండల కాంగ్రేస్ పార్టి ఆద్వర్యంలో స్థానిక తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు వరిదాన్యం క్వింటాకి 2500రూపాయలు గిట్టుబాటు ధరకెటాయించి ధాన్యం కొనుగోలు చేసి రైతును ఆర్ధికంగా ఆదుకోవాలన్నారు. రైతురుణాలు లక్ష రూపాయలు మాఫి, కొత్తరుణాలు ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయంలో డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. తొలుత పార్టి కార్యాలయం నుండి మండల కేంద్రంలోని ప్రధాన పురవీధుల గుండా ర్యాలిని తహాశీల్దార్ కార్యాలయం వరకు భారిగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు పసుపులేటి సుజాత రామారావు, మాళోత్ వెంకట్‌లాల్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్, మండల మహిళా అద్యక్షురాలు గంగా, శంషాద్‌బేగం, దీకొండరాము, రామారావు, జవహర్‌లాల్ నెహ్రు, మాణిక్యరావు, వశ్యా, జగన్నాధం, తదితరులున్నారు.



# ధరణి ఎత్తివేయాలని బైక్‌ర్యాలీ,వినతిపత్రం : కాంగ్రెస్

నెల్లికుదురు,నవంబర్ 24,ప్రభాతవార్త

ధరణి పోర్టల్‌ను ఎత్తివేసి,భూమి ఉన్న ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రేస్‌పార్టీ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించి,తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు బైరు అశోక్‌గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రేస్ ఉపాధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,ఎంపిటీసి ఫోరం రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్‌తోపాలు పలువురు పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడుతూ....రాష్టంలోని రైతులందరికి బ్యాంక్ రుణాలు మాఫీ చేయాలని,దళిత,గిరిజన,బిసి బంధు పథకాలను అమలు చేయాలని,మోస పూరితమైన ధరణి పోర్టల్‌ను ఎత్తివేసి,అర్ఓఅర్ ప్రకారం పట్టాలు ఇవ్వాలని మండల కాంగ్రేస్ ఆధ్వర్యంలో డిమాండ్ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీపాల్‌రెడ్డి,నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్‌లు గుగులోతు బాలాజీ నాయక్, జెల్ల సోమయ్య సలుగు పూర్ణచ ందర్,కిషన్‌నాయక్,గొల్లపెల్లి ప్రభాకర్,రాజు నాయక్,బైరు శ్రీనివాస్,గంగిడి ఎల్లారెడ్డి,బాస్కర్ నాయక్,ఆకుల కొంరెల్లీ,మంచాల వెంకటేశ్వర్లులతోపాటు పలువురు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో...**

నర్సింహులపేట : టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జీ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు మండల ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించి,తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు రమేష్ తెలిపారు.అనంతరం మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పెద్దనాగారం స్టేజి సర్పంచ్ సోమిరెడ్డి,ఉప సర్పంచ్‌లు రాజేందర్ నాయక్,అనీల్,బిసి సెల్ అద్యక్షులు వెంకన్న,ఎస్టీసెల్ అధ్యక్షులు దస్రునాయక్,యూత్ మండల నాయకులు శ్రీపాల్, రామకృష్ణ ,అనిల్,లింగన్న,వివిద గ్రామాల అధ్యక్షులు రామకృష్ణ,ఉప్పలయ్య, వెంకన్న,మహబూబ్‌ఖాన్, మల్లయ్య,శ్రీనివాస్ ,ఐలయ్య ,మహిపాల్‌రెడ్డి,అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దంతాలపెల్లిలో...**

దంతాలపెల్లి : రాష్టంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు భద్రు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పిసిసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహశీల్దారు కార్యాలయం ముందు రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారుకు వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రైతులు సామాన్య ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, టీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతు వ్యతిరేక జీవోలను తీసుకువచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి యాకయ్య, లింగారెడ్డి, విజేందర్, శ్రీనివాస్ రెడ్డి, మల్లా రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

**పెద్దవంగరలో...**

పెద్దవంగర : ధరణి పోర్టాల్ రద్దు చేసి భూసమస్యలను పరిష్కారించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం తహాశీల్దార్ రమేష్‌బాబుకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్‌ను రద్దు చేసి పాత పద్ధతిని తీసుకురావాలని డిమాండ్ చేశారు.నిషేధిత జాబితాలో పొరపాటుగా నమోదైన భూముల సమస్యలను వెంటనే పరిష్కారించాలన్నారు. ధరణితో ప్రభుత్వం రైతుల పొట్టకొడుతుందని తక్షణమే రైతు రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు భూమి ఇస్తే తెలంగాణ ప్రభుత్వం ధరణీ పేరుతో ఉన్నా భూమిని పట్టా కాకుండా చేస్తుందని విమర్శించారు.వెంటనే ధరణి పోర్టల్‌ను రద్దు చేసి పేద రైతులకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల పూర్ణచందర్,గద్దల ఉప్పలయ్య,మెట్టు నగేష్,సీతారాం నాయక్,సతీష్,అనపురం శ్రీనివాస్, జగ్గనాయక్,వేణు,రాంబాబు,రాజు, యాకయ్య,వెంకన్న నాయక్, దేవానాయక్,కర్ణకర్,శ్రీను ముదిరాజ్,పాషా, సత్యం,వినోద్,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.





# పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మీ గొప్పవరం

## -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

రఘునాథపల్లి, నవంబరు24 ప్రభాతవార్త :

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మీ గొప్పవరమని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలోని రైతువేదిక భవనంలో ఆయన కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ 62మంది లబ్ధిదారులకు చెక్కులను అందచేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి తహసీల్దార్ అన్వర్ అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన కొత్తలో కల్యాణలక్ష్మీ పథకం ఇవ్వమని ఎవరూ సీఎం కేసీఆర్‌ను అడగలేదని, అయినప్పటికీ గొప్ప మనసున్న కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ పథకాలు అందించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ, జిల్లాసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, మండల అధ్యక్షులు వారాల రమేష్, రైతుకోఆరినడనేటర్ గొరిగెరవి, ముసి పట్ల విజయ్, నామాల బుచ్చయ్య, మద్లపల్లి సునీత, దొనికల రమాదేవి, కుర్ర కమలాకర్‌గౌడ్, మేడేస్వామి, మల్లంపల్లి ఎల్లస్వామి, దుబ్బాక హరీష్‌గౌడ్,తాటికొండ వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.



# సీసీబెడ్ నిర్మాణంపట్ల జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన భక్తులు

లింగాలఘణపురం, నవంబరు24 ప్రభాతవార్త :

మండలంలోని కొత్తపల్లి గ్రామ ప్రజల కోరిక మేరకు రామాలయంలో సీసీబెడ్ నిర్మించేందుకు వెంటనే స్పందించి ఏర్పాట్లు పూర్తిచేసినందుకు గాను జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డికి కొత్తపల్లి గ్రామ ప్రజలు, అయ్యప్పస్వాములు భక్తులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆదేశానుసారం సీసీబెడ్ నిర్మాణంకోసం లింగాలఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి గ్రామ ప్రజలు, భక్తులు కోరిన వెంటనే సుమారు లక్షరూపాయల విలువగల అంతర్గత సీసీబెడ్‌ను నిర్మించారన్నారు. ఈసందర్భంగా ప్రజలు ,భక్తులు జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేస్తూ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నతపదవులు పొంది ఉన్నతస్థాయిలో ఉండి ఇలాంటి సేవాకార్యక్రమాలు ఎన్నో చేసేవిధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల సోషల్‌మీడియా కన్వీనర్ గాదెపాక విష్ణు, పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడుదాసరిస్వామి, యువజన నాయకుడు దాసరి లింగన్న, గ్రామస్థులు వెంకటయ్య, శ్రీను, గునిగంటి కుమార్, రాసకుమార్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## రాష్ట్ర మహాసభల విజయవంతం చేయండి

నెల్లికుదురు,నవంబర్ 24,ప్రభాతవార్త

డిసెంబర్ 9,10 తేదిల్లో హైద్రాబాద్‌లో జరిగే గీత పనివారల సంఘం



2వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని అసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకన్న పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు నలమాస సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల వెంకటసోములు,వెంకన్న,లింగమూర్తి,చిన్న శ్రీను,మల్లయ్య ,మల్లేషం, కృష్ణయ్య,మహేష్,వెంకటలక్ష్మి,నవీన్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పురుగులమంది తాగి యువకుడి ఆత్మహత్య

జఫర్‌గడ్, నవంబరు24 ప్రభాతవార్త :

మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికిచెందిన వంగాల నాగరాజు (28) కడుపునొప్పి భరించలేక పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ మాధవ్‌గౌడ్ తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు.

**-పరామర్శించిన ఎమ్మెల్యే..:**

తిమ్మాపూర్ గ్రామానికిచెందిన వంగాల నాగరాజు ఆత్మహత్యకు పాల్పడడంతో మృతుడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రాజయ్య పరామర్శించారు. ఈసందర్భంగా వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ బేబీ శ్రీనివాస్, సంర్పచ్‌లు పొన్నాల జ్యోతినాగరాజు, అశోక్, మార్కెట్ డైరెక్టర్ ఎంతల రాజ్‌కుమార్, నరేష్ పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల ఫోన్‌కాల్‌కు స్పందించవద్దు

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు24 ప్రభాతవార్త :

డివిజన్‌కేంద్రంలోని విద్యాజ్యోతి డిగ్రీ పీజీ కళాశాలలో ఏసీపీ డి.రఘుచందర్ సైబర్‌క్రైం నేరాలు, ర్యాగింగ్, రోడ్డుభద్రత నియమాలు గురించి విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ ఫోనుకు వచ్చే అనసరమైన లింకులు,మెసేజ్‌లు గుర్తు తెలియని వ్యక్తులు చేసే ఫోన్‌కాల్స్‌కు స్పందించవద్దని సూచించారు. అలాగే జూనియర్లు, సీనియర్లు ఒకరికొకరుస్నేహాభావంతో ఉండాలని, ర్యాగింగ్‌లాంటివి చేయడం చట్టరిత్యా నేరం అన్నారు. కళాశాలకు మోటారుసైకిళ్లపై వచ్చే విద్యార్థులు విధిగా హెల్మెట్ ధరించి రావాలని, డ్రైవింగ్‌లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. చెడువ్యసనాలపై గుట్కా, మాదకద్రవ్యాలు, జూదం వంటివాటికి దూరంగా ఉండాలని హితవుపలికారు. కార్యక్రమంలో సీఐ అల్లెరాఘవేందర్, ఎస్ఐ శ్రావణ్ కుమార్, విద్యాజ్యోతి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు.



## వాహనాల వేలం ద్వారా రూ.10.12 లక్షల ఆదాయం

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో పలు కేసుల నేపథ్యంలో స్వాధీన పరుచుకొని ఉంచిన వాహనాలను గురువారం బహిరంగ వేలం వేసారు. జిల్లా ఎక్సైజ్



సూపరిండెంట్ బి.కిరణ్ సమక్షంలో ఈ బహిరంగ వేలం జరిగింది. స్టేషన్‌లో ఉన్న రెండు కార్లు, రెండు ఆటోలు, 35 ద్విచక్రవాహనాలను బహిరంగ వేలంలో విక్రయించగా (స్క్రాబ్‌తో సహా) రూ. 10.12 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. బహిరంగ వేలం గురించి ముందుగా ప్రకటించిన నేపథ్యంలో గూడూరు మండలం నుండే కాకుండా భూపాలపల్లి, వరంగల్, మహబూబాబాద్ ప్రాంతాల నుండి కూడా వేలంలో పాల్గొనేందుకు తరలిరాగా ఇందులో 40 మంది బహిరంగ వేలంలో ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి మాట్లాడుతూ డిప్యూటీ కమీషనర్ అంజన్‌రావు ఆదేశాల మేరకు ఇఎస్ సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించినట్లు తెలిపారు. కాగా ఈ వేలం కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్‌లో సదుపాయాలు కల్పించాలి

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ స్పోర్ట్స్ పాఠశాలలో అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెనుక ప్రభాకర్ డిమాండ్ చేసారు. గిరిజన విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంచి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడాకారుల తర్ఫీదు కొరకు సరైన క్రీడా మైదానం అవసరమన్నారు. నిష్ణాతులైన అంతర్జాతీయ క్రీడాకారులను కోచ్‌లుగా నియమించినప్పటికీ సరైన సదుపాయాలు లేని కారణంగా నిష్ప్రయోజనమవుతున్నదన్నారు. క్రీడాకారులుగా ఎదిగే వారికి ప్రత్యేక మెనూ పాటించాల్సి ఉండగా కేవలం ఆశ్రమ పాఠశాలల మెనూ మాత్రమే పాటిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనీ ఈ స్పోర్ట్స్ పాఠశాలపై అధికారులు దృష్టి సారించి అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## గూడూరులో కాంగ్రెస్ ఆందోళన

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

టిపిసిసి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో చేపట్టిన ఆందోళన కార్యక్రమాలలో భాగంగా కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో గూడూరులో కూడా గురువారం ఆందోళన చేపట్టారు. ఈమేరకు తహసిల్ కార్యాలయం వరకు కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిటి నాగరాజుకు అందజేసారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ శ్రీనివాసరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు చంటి స్వామి, నాయకులు ఎండి యాకుబ్‌పాషా, యాకాంబ్రం, రసూల్, ఉపసర్పంచ్ సంపత్, కన్నెబోయిన వెంకన్న, మల్లేష్, శ్రీనివాస్, సురేందర్, యాదగిరి, పూనెం యాకయ్య పాల్గొన్నారు.



## గూడూరులో పోలి పాడ్యమి వేడుక

### గంగా హారతి-ఒడి బియ్యం సమర్పణ

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

పోలి పాడ్యమి సందర్భంగా గూడూరులో పలు వేడుకలు నిర్వహించారు. కార్తీకమాసానికి ముగింపు పలికి మార్గశిర మాసానికి స్వాగతం పలుకుతున్న



తరుణంలో ప్రత్యేకతను సంతరించుకున్న పోలి పాడ్యమి రోజు వేకువ జాము నుండే భక్తులు పలు కార్యక్రమాలు చేపట్టారు. పట్టణ శివారులోని పాకావాగులో వణికించే చలిని కూడా లెక్క చేయకుండా నదీస్నానం ఆచరించి దీపోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగా హారతి పట్టి దీపాలను వాగులో వదిలారు. అనంతరం స్థానిక సనాతన శివాలయంలో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించారు. పెద్దెత్తున తరలి వచ్చిన మహి

## పండ్ల మొక్కల ద్వారా ప్రయోజనం

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

పండ్ల మొక్కల పెంపకం వల్ల అనేక ప్రయోజనాలున్నాయని లోఢి సాంఘీక సేవా సంస్థ రాష్ట్ర ప్రతినిధి ఉష అన్నారు. మండలంలోని సీతా నాగారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ప్రాంగణాల్లో గురువారం లోఢి ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. నాటిన మొక్కలను సంరక్షించే విశయంలో శ్రద్ధ చూపాలని కోరారు. పండ్ల మొక్కలు నాటడం వల్ల ఒనగూరే ప్రయో జనాలను




ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో లోఢి ప్రతిని ధులు కిరణ్, సురేష్, యశోద, మురళి, హెచ్‌ఎం బాలాజి, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

*గూడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త*

ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జాన్‌నాయక్ డిమాండ్ చేసారు. సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కేవలం విద్యాశాఖలో మాత్రమే ఈ ప్రక్రియను వాయిదా వేయడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.




## ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి ఏ మాత్రం కృషి చేయడం లేదు

### అటవి సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ 26న చలో రాజ్‌భవన్

*కొత్తగూడ నవంబర్ 24 ప్రభాతవార్త*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమానికి ఏమాత్రం కృషి చేయడం లేదని అఖిలభారత రైతుకూలి సంఘం రాష్ట్ర నాయకులుపుల్లన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన




మాట్లాడుతూ అటవి సంరక్షణ నియమాల వలన ఆదివాసీ హక్కులు హరించి వేయ బడుతాయనిపాలకులు తీసుకువస్తున్న జీవోలు పెట్టుబడిదారులకు బహుళ జాతి కంపెనీలకు ఉపయోగ పడతాయని, దీనివలన ఆదివాసీలు సు మారు దేశంలో 40 కోట్లమంది నిర్వీర్యం అవుతారని ఇలాంటి చట్టాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. జై జవాన్ జై కిసాన్ అనే నినాదాలు ఇచ్చే ప్రభుత్వాలు ఆచరణలో రైతుల సంక్షేమానికి ఏ మాత్రం కృషి చేయకపోగా నడ్డి విరిచే విధానాల్ని అమలు చేస్తున్నాయని అన్నారు. రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర ప్రకటించే పరిస్థితి లేదని అన్నారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి గ్యారెంటి చట్టం చేయాలని, కేంద్ర ప్రభుత్వం రైతాంగ ఉద్యమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రైతాంగ ఉద్యమ నాయకుల పైపెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని అమరులైన రైతులకు 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26నచలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలిసంఘం మండల కార్యదర్శి సాంబరాజు, వెకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కార్పోరేటర్

*పోచమ్మమైదాన్, నవంబర్ 24, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగరం 24వ డివిజన్‌కు చెందిన సింగారపు బాబు గురువారం గుండె నొప్పితో మరణించడంతో విషయం తెలుసుకున్న స్థానిక కార్పోరేటర్ ఆకుతోట రామ తేజస్వినీ శిరీష్ సింగారపు బాబు నివాసానికి వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్యనాయకులు శివరాజ్, కిరణ్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూమి కాస్తుదారులైన ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలి

### ధరణి పోర్ట్ రద్దు చేయాలి

*కొత్తగూడ నవంబర్ 24 ప్రభాతవార్త*

ఏజెన్సీ ప్రాంతాలలో పోడు భూమి కాస్తుదారులైన ప్రతి రైతుకు పట్టాలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం వద్ద నుండి ర్యాలీ చేస్తూ తహశీల్దార్ కార్యాలయంలో డీటి నర్సయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా వజ్జ సారయ్య మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ధరణి రద్దుచేయులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రేవంత్‌రెడ్డి ఆదేశానుసారంగ కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదరి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాలతో ఈ ర్యాలీ చేసి తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరగిదని అన్నారు. ధరణితో రాష్ట్ర ప్రభుత్వం రైతుల పొట్ట కొడుతుందని పోడు భూములకు పట్టాలు ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని, ఫారెస్టు అధికారులను ఉసిగొల్పి పోడు భూములను తీసుకోవాలని ప్రయత్నింస్తే ఊరుకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి చల్లా నారా యణరెడ్డి, జిల్లా నాయకులు లావణ్యవెంకన్న, మండల ప్రధానకార్యదర్శి బిట్ల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఉల్లెగుల రమేష్, మండల అధ్యక్షులు ముస్కు వెంకన్న, ఎంపీటీసి ఫోరమ్ అధ్యక్షులు బూర్క పుష్పలత, బొల్లు రమేష్, ఎస్‌కె పాషా, రాజం సారంగం, వెల్దండి వేణు, యాకయ్య, సంగి సంపత్, రాజం సాంబయ్య, కాట వెంకనన్నలతో పాటు పార్టీ కార్యకర్తలుపాల్గొన్నారు.



# గిరిజన జీవితాలలో వెలుగు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

## త్వరలో సిఎం చేతుల మీదుగా అటవీ హక్కు పత్రాల పంపిణీ

## రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్



**మహబూబాబాద్, ప్రభాతవార్త:** ఎంతోకాలంగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు అర్హులైన గిరిజనుల జీవితాలలో వెలుగు నింపేందుకు అటవీ హక్కు పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అందిస్తామని రాష్ట్ర గిరిజన, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 62 కోట్లతో నిర్మించిన జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు మెడికల్ కళాశాల నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ కె. శశాంక, జెడ్పీ చైర్ పర్సన్ ఆంగోతు బిందు, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి మంత్రి పరిశీలించారు. నూతనంగా నిర్మించిన కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ పనులతో పాటు గదులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లాకే తలమానికంగా నూతన కలెక్టర్ కార్యాలయంతో పాటు మెడికల్ కళాశాల నిలుస్తుందని, త్వరలో జిల్లాకు ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్నారని, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి పట్టణాన్ని అందంగా తీర్చిదిద్దాలన్నారు. గత రెండు రోజుల క్రితం అటవీ శాఖాధికారి శ్రీనివాసరావు మృతి బాధాకరమని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అట్లే దాడిచేసిన వారిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, రోడ్డు భవనాల శాఖ జిల్లా అధికారి తనేశ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ నాగభవాని, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధ్యక్ష తరహా పాలన దిశగా బీజేపి యత్నాలు

## ఫెడరల్ వ్యవస్థపై దాడిలో భాగంగానే ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

అధ్యక్ష తరహా పాలన దిశగా కేంద్రంలోని బీజేపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని ఓ ప్రైవేట్ హాల్‌లో సిపిఐ వరంగల్ మండల శిక్షణా తరగతులు రెండవ రోజు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మతోన్మాద శక్తులు పేట్రేగి పోయారని, ప్రజాస్వామ్య వ్యవస్థ రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చారన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ భావాజాలం అమలుకు కుట్ర చేస్తున్నారని, ఫెడరల్ వ్యవస్థపై దాడి చేస్తున్నారని ఆరోపించారు.

అందులో భాగంగానే బీజేపి అధికారంలో లేని రాష్ట్రాలపై గవర్నర్‌లచేత పాలనలో జోక్యం చేసుకుంటూ, తమకు లొంగని వారిపై ఈడీ, ఐటీ, సీబీఐల చేత దాడులకు పాల్పడుతున్నారని, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా దాడులు చేయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాలు కలిసి కట్టుగా పోరాడే రోజు ఎంతో దూరంలో లేదని, ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ప్రతిపక్షాలను అణిచివేసే చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో వామపక్ష




లౌకిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఎర్ర జెండా పార్టీలన్ని ఏకం కావాలని కోరారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కే వరకు సీపీఐ భూ పోరాటాలను కొనసాగిస్తుందని చెప్పారు. భూ పోరాటాలలో పోరాటాల గడ్డ అయిన వరంగల్ జిల్లా అగ్రభాగాన నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాస్ రావు, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, హన్మకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్, జిల్లా నాయకులు బుస్సా రవీందర్, జాన్‌పాల్, రమేష్, సంతోష్, శరత్, బద్రి, రవి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో టీఆర్ఎస్‌పట్ల ప్రజలలో వ్యతిరేకత పెరిగింది..!

## బీజేపీ ఐటీ దాడులతో ప్రభుత్వంపై సానుభూతి పెరుగుతుంది

## బీజేపీ కేసీఆర్‌పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుంది

## పోడుభూముల సమస్యకు ప్రధానకారణం టీఆర్ఎస్

## విలేకరుల సమావేశంలో సీపీఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రాష్ట్రంలో నేడు బీజేపీ అవలంభిస్తున్న విధానాలపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం ఆర్ అండ్ బి అతిథిగృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తనదైన శైలిలో బీజేపీని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తే బీజేపీ కేసీఆర్‌పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. మునుగోడు ఎన్నికలతో తెలంగాణ రాష్ట్రంలో నిలబడేది బీజేపీ అనే లక్ష్యం దెబ్బతిన్నదని అన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులు బీజేపీకి సంబంధం లేదని చెప్పుకుంటూనే హైకోర్టు, సుప్రీంకోర్టులకు ఎందుకు వెళ్లుతున్నారని విమర్శించారు. తెలంగాణలో టీఆర్ఎస్‌పట్ల ప్రజలలో వ్యతిరేకత పెరిగింది కానీ ఈవిధంగా బీజేపీ ఐటీ దాడుల ద్వారా టీఆర్ఎస్ ప్రభుత్వంపై సానుభూతి పెరుగుతుందన్నారు. పోడు భూముల సమస్య ఈ విధంగా ఉండటానికి గల ప్రధాన కారణం టీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. మునుగోడు ఎన్నికల ముందు తమకు సీఎం అనేక హామీలు ఇచ్చారని, వాటిని రాష్ట్రంలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయడం ద్వారానే బీజేపీని ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. బీజేపీ హక్కులు హరించే విధంగా పనిచేస్తుందని దుయ్యబట్టారు. బీజేపీని ఎన్నికల్లో ఓడించడం కాదు వారి భావాజాలాన్ని మార్చాలని టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌తో పొత్తులపై అప్పుడే చర్చిస్తామని, కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో బీజేపీని ఎదుర్కోవడం ప్రధాన సమస్య అన్నారు. బీజేపీ ఈడీ, సీబీఐలతో దాడులు చేయిస్తే రాష్ట్రంలో కాషాయ పార్టీలపై ప్రజలు తిరగబడతారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై దాడులుచేసి ప్రభుత్వాన్ని పడగొట్టాలి అనుకుంటే ప్రజల్లో సానుకూలత పెరిగిందన్నారు. కొన్ని సమస్యలపై ట్రేడ్‌యూనియన్‌లు కలిసి పనిచేశాయన్నారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం మోడీరాకకు నిరసన తెలియచేశామని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించడమే మోదీ విధానం అన్నారు. అలాగే అటవీశాఖ అధికారి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పోడు భూముల సమస్య పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సూచించారు. సమావేశం అనంతరం జనగామ జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు జిల్లెల గణేష్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్ ఇతర కమిటీ సభ్యులతో కలిసి కార్పొరేట్ సెలూన్‌లకు వ్యతిరేకంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరుతూ తమ్మినేని వీరభద్రంకు వినతిపత్రం అందచేశారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎండి. అబ్బాస్, జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడినడ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి చుంచు విజయేందర్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కంట్రోల్‌రూమ్‌ను తనిఖీచేసిన కలెక్టర్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య గురువారం తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 24గంటలపాటు సిబ్బంది దఫాల వారిగా అందుబాటులో ఉంటారని, ఇప్పటివరకు ఈ సెంటర్‌కు (13)కాల్స్ వచ్చాయని, అట్టి ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కారం చూపించామని ఆయన తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ధాన్యం కొనుగోలులో రవాణా చేయుటలో ధాన్యం కొనుగోలు సెంటర్‌లో వసతులపై ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా వెంటనే 6303928718నంబర్‌కు కాల్ చేయవచ్చునని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల క్రీడల్లో పాలకుర్తికి ప్రథమ బహుమతి



**పాలకుర్తి, నవంబరు24 ప్రభాతవార్త :** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో జరిగిన దివ్యాంగులకు జిల్లాస్థాయి పోటీలలో పాలకుర్తి మండల దయన్న దివ్యాంగుల సేవాసమితికి కబడ్డి, పరుగుపందెం, షాట్‌పుట్ లలో ప్రథమ బహుమతులు లభించాయని సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగులకు ఆటలు నిర్వహించడంజరిగిందని, ఇందులో పాలకుర్తి మండల దయన్న దివ్యాంగుల సేవాసమితి కబడ్డీ, రన్నింగ్, షాట్‌పుట్‌లలో ప్రథమ బహుమతులు సాధించడం గర్వకారణం అన్నారు. క్రీడలలో ఎస్.అంజయ్య, మంద ఎల్లయ్య, మద్దికుంట్ల స్వామి,చిట్యాల సంధ్య, వెంకన్న, కెవిన్ నర్సయ్య, సంతోష్ పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు హెల్త్ స్క్రీనింగ్

## ఆరోగ్య సమస్యలపై జాగ్రత్తగా ఉండాలి

## డా. బి. శ్రీనివాస్, డా. బి. జయప్రద

**ములుగు, నవంబర్ 24, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశం మేరకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కె) ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో డా.బి.శ్రీనివాస్, డా.బి.జయప్రదలు గురువారం హెల్త్ స్రీనింగ్ జరిపారు. ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ స్క్రీనింగ్ లో వైద్యులు ప్రత్యేక శ్రద్ధతో పరీక్షలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు ఈ ప్రోగ్రాం ద్వారా పిల్లలలో ఎదుగుదల లోపాలు, కంటి సమస్యలు, దంత సమస్యలు, గుండె జబ్బులు జన్మతహా వచ్చే లోపాలు, రక్తహీనతతో పాటు 30 రకాల వ్యాధులకు సంబంధించి స్క్రీనింగ్ చేసి బాధిత పిల్లలను సమీప పీహెచ్‌సికి. ఏరియా ఆసుపత్రికి. ఎంజీఎంలకు రెఫర్ చేసి తీసుకెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్లతో పాటు ఫార్మసిస్ట్ నవీన్, రమాదేవి ఏఎన్ఎం, ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

